# భారత శక్తి

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి : 20 | సంచిక : 301 | శనివారం,మే 23 , 2026 | పేజీలు : 12 | వెల : 1.00

## జగన్‌కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు

- బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు వేస్తారు - ఆయన అద్భుత నటనకు భాస్కర్ అవార్డు గ్యారంటీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసిపి సైకోల కుట్ర - రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి
- కడప కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



**కడప (భారత శక్తి)** ఈరోజు జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చని అన్పించింది. తల్లి, చెల్లిని తరిమేశారు, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా

2లో..

## కోటీశ్వరులకే కోటానా?

### ఐఏఎస్ పిల్లలకు ఇంకెందుకు రిజర్వేషన్లు




- సామాజిక సాధికారిత పేరిట అసలైన అర్హులకు తీరని అన్యాయం!
- 'క్రీమీలేయర్' దోపిడీపై సుప్రీంకోర్టు సంచలన, ఘాటైన వ్యాఖ్యలు
- జర్వేషన్ల ఫలాలు అందరికీ అందాలి: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు.
- 'క్రీమీలేయర్' మినహాయింపులపై సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన.






**న్యూఢిల్లీ, మే 22 భారత శక్తి:** రిజర్వేషన్ల వ్యవస్థ లక్ష్యం నెరవేరాలన్నా, సమాజంలో సమతుల్యత సాధ్యం కావాలన్నా వెనుకబడిన తరగతుల్లోని ధనిక, ఉన్నత వర్గాలను (క్రీమీలేయర్) మినహాయించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొంది సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాలకు చేరుకున్న కుటుంబాలు... మళ్లీ మళ్లీ తమ పిల్లల కోసం కోటా ప్రయోజనాలను ఆశించడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉండి, సమాజంలో అత్యున్నత హోదా అనుభవిస్తున్నప్పుడు... వారి పిల్లలకు ఇంకా రిజర్వేషన్ల అవసరం ఏముంది?" అని సర్వోన్నత న్యాయస్థానం నిలదీసింది. వెనుకబడిన తరగతుల్లోని 'క్రీమీ లేయర్'కు రిజర్వేషన్ల మినహాయింపులను సవాల్ చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ సంచలన వ్యాఖ్యలు చేసింది. "ఇలాగే ఒకే వర్గం పదేపదే ప్రయోజనాలు పొందుతూ పోతే... అసలైన వెనుకబడిన

2లో..

## ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

- ఎవరెస్ట్ బేస్ క్యాంపు వైపు తిరిగి వస్తుండగా మృతి
- మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తింపు
- పయనీర్ అడ్వెంచర్స్‌కు చెందిన పర్వతారోహకులుగా వెల్లడి



**న్యూఢిల్లీ (భారత శక్తి)** ఎవరెస్ట్ శిఖరంపై విషాదం చోటు చేసుకుంది. శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన తర్వాత, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వైపు తిరిగి వస్తుండగా ఇద్దరు భారతీయ పర్వతారోహకులు మరణించారు. పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఫీల్డ్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఖిమ్‌లాల్ గౌతమ్ మాట్లాడుతూ, ఎవరెస్ట్ అధిరోహణకు అనుమతులు ఉన్న 'పయనీర్ అడ్వెంచర్స్'కు చెందిన ఇద్దరు

2లో..

## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

- వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామన్న భట్టివిక్రమార్క
- సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి వాటికి ప్రాధాన్యత
- వ్యవసాయ రంగంలో లక్ష్యాలను మించి రుణాలు ఇస్తున్నాయని బ్యాంకులకు కితాబు



**హైదరాబాద్ (భారత శక్తి)** మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు.

2లో..



## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- ఎంపి ఈటల**



**సికింద్రాబాద్ (భారత శక్తి)** అఖిల పక్ష నాయకులు, ప్రభుత్వ, రాంకీ అధికారులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ జవహర్ నగర్ డంప్ యార్డ్ లో క్షేత్ర పరిశీలన చేసి సమీక్ష నిర్వహించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో పదివేల మెట్రిక్

2లో..

## జి.హెచ్.ఎం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సాబ్ ఏ క్యా హై..?

- జీ.హెచ్.ఎం.సీ లో అవినీతి తిమింగలాలు
- నిధుల దుర్వినియోగంపై నివేదిక ఇవ్వకుండా ప్రభుత్వ అధికారుల దౌర్జన్యం .
- మరణించిన మహిళ పేరిట ఫ్యామిలీ పెన్షన్ డ్రా చేసిన రికార్డ్ అసిస్టెంట్!
- చర్యల నివేదిక (ATR) అడిగితే బాధితులపై అధికారుల దురుసు ప్రవర్తన
- జి.హెచ్.ఎం.సి అడిషనల్ కమిషనర్ అడ్మిన్ శంకరయ్య పై చర్యలు తీసుకోవాలి..!
- జి.హెచ్.ఎం.సి విజిలెన్స్ ఏ.సి.బి నిగా విభాగాలు ఏం చేస్తున్నాయి.
- మున్సిపల్ శాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ సెక్రెటరీ జయేష్ రంజన్ దృష్టి సారించాలి..!




జీహెచ్ఎంసీ కార్యాలయం ప్రజా సేవకు కాదు, అవినీతి తిమింగలాల సుఖవాసానికి కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లుంది! చనిపోయిన మహిళనూ వదలకుండా పింఛన్ నిధులు నొక్కేసిన ఓ ఘనపాఠి 'రికార్డ్ అసిస్టెంట్' లీలలు బయటపెడితే.. చర్యలు తీసుకోవాల్సిన సాబ్స్, బాధితులపైనే సింహాల్లా గర్జిస్తున్నారు. 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' అడిగితే అడిషనల్ కమిషనర్ శంకరయ్య అండ్ కో ప్రదర్శిస్తున్న అహంకారం చూస్తుంటే, వీరు పౌర సేవకులా లేక అవినీతికి అంగరక్షకులా అనే అనుమానం కలగక మానదు. కమిషనర్ ఆర్.వి.కర్ణన్ గారూ.. మీ కళ్లెదుటే సాగుతున్న ఈ 'పెన్షన్' దోపిడీపై ఏసీబీ, విజిలెన్స్ బ్రహ్మాస్త్రాలు ఎప్పుడు కదులుతాయి? లంచగొండుల దౌర్జన్యానికి చరమగీతం పాడేదెన్నడు?

**హైదరాబాద్, మే 22: భారత శక్తి** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రధాన కార్యాలయంలో అవినీతి వ్యవహారాలు మరోసారి కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ పెన్షన్ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఓ ఉద్యోగిపై ఫిర్యాదు చేస్తే, దానికి సంబంధించిన 'చర్యల నివేదిక' (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) ఇవ్వకుండా అధికారులు బాధితులను వేధిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని చెప్పే జీహెచ్ఎంసీ యంత్రాంగం.. క్షేత్రస్థాయిలో మాత్రం సమాచారం అడిగిన పౌరులను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తోంది.

### చనిపోయిన వారి పేరిట పెన్షన్ దోపిడీ!

వివరాల్లోకి వెళ్తే.. జీహెచ్ఎంసీ రవాణా విభాగంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన మొహమ్మద్ సలీమ్ అనే ఉద్యోగి తీవ్ర అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. దివంగత హాజీ బేగం అనే మహిళ మరణించిన తర్వాత కూడా, ఆమె బతికే ఉన్నట్లు చూపిస్తూ ఆమె పేరిట వచ్చే 'కుటుంబ పింఛను' (ఫ్యామిలీ పెన్షన్) నిధులను సదరు ఉద్యోగి అక్రమంగా డ్రా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టాడు. ఈ భారీ కుంభకోణంపై 'ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్' ప్రతినిధులు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేశారు. (ఫిర్యాదు గుర్తింపు సంఖ్య: 13629752). ఈ ఫిర్యాదు ఆధారంగా గతంలోనే (07-10-2021 నాటి కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం) సదరు ఉద్యోగిపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించి, అతడిని సస్పెండ్ చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

### సమాచారం అడిగితే దురుసు సమాధానాలు!

అయితే, ఈ ఫిర్యాదుపై ప్రస్తుతం జీహెచ్ఎంసీ తీసుకున్న పూర్తి స్థాయి

2లో..

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్(భారత శక్తి)** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరిం చేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు

2లో..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

### - మంత్రి సీతక్క

**ములుగు,(భారత శక్తి)** ములుగు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమెంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు,

2లో..

## సీఎం రేవంత్ ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి

### - కవిత




**హైదరాబాద్ (భారత శక్తి)** తెలంగాణ రక్షణ సేన అధ్వర్యంలో శుక్రవారం నాడు నిరసన కార్యక్రమం జరిగింది. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తదితరులు పాల్గొన్నారు. కవిత మాట్లాడుతూ రైతుల గోస పట్టని సర్కారుకు బుద్ధి రావాలని సెక్రటేరియట్ ముందు నిరసన తెలపడం జరిగింది. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసి వారికి బాసటగా నిలవాలన్న సోయి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మండుతున్న ఎండలతో వడదెబ్బకు గురై కల్లాల్లోనే ఊపిరి వదులుతున్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలు, పొద్దుతిరుగుడు పువ్వు, జొన్నలను ఆరబెడుతూ కాంటా వేసే వారి కోసం ఎదురు చూస్తున్నారు. తూకంలో తరుగు తీస్తున్నారు. తేమ పేరిట కొనుగోళ్లను ఆలస్యం చేస్తున్నారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా చెప్తూ రైతులను మిల్లర్లు మోసం చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖను సమీక్షించని సీఎం రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి తెచ్చుకుని ప్రత్యక్షంగా

2లో..

## రేవంత్, బండి సంజయ్ ఇద్దరూ తోడు దొంగలే..




**హైదరాబాద్ (భారత శక్తి)** ఒక మైనర్ బాలికపై ఘోరమైన అఘాయిత్యం జరిగితే.. కంప్లైంట్ తీసుకోవడానికి కూడా నిరాకరించిన ఈ రాష్ట్ర హోంమంత్రి (ముఖ్యమంత్రి) రేవంత్ రెడ్డికి అసలు బుర్ర ఉందా అని బీఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక పోక్సో

2లో..

## బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

### - హరీష్ రావు



**హైదరాబాద్(భారత శక్తి)** బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఫార్మా సిటీకే కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని పార్లమెంట్ చట్టంలో ఉంది. హై కోర్టులో ఈ మధ్య ఒక కేసులో తాము ఫార్మా సిటీని కంటిన్యూ చేస్తున్నామని రేవంత్ ప్రభుత్వం చెప్పింది. రేవంత్

2లో..

# కోటీశ్వరులకే కోటానా?..

వారికి న్యాయం జరగదు. ఈ ధోరణి కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి మనం ఎప్పటికీ బయటపడలేము" అని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

### ఇంద్ర సాహ్నీ తీర్పు నేపథ్యం.. న్యాయపరమైన రక్షణలు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4), ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు (రాదీజ) రిజర్వేషన్లు కల్పించే అధికారం ప్రభుత్వాలకు ఉంది. అయితే, ఈ రిజర్వేషన్లు శాశ్వతంగా అర్హులకు మాత్రమే అందాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు గతంలోనే పలు కీలక తీర్పులను ఇచ్చింది. ఇంద్ర సాహ్నీ కేసు (1992): చారిత్రాత్మకమైన 'మండల్ కమిషన్' కేసు తీర్పులో తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. వెనుకబడిన తరగతుల్లోని 'క్రీమీ లేయర్' (ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన వారు)ను రిజర్వేషన్ల పరిధి నుంచి తప్పనిసరిగా మినహాయించాలని ఆదేశించింది. రాజ్యాంగబద్ధమైన పదవులు, క్లాస్-1, క్లాస్-2 (ఐఏఎస్, ఐపీఎస్ వంటి) సివిల్ సర్వెంట్ల పిల్లలను క్రీమీలేయర్‌గా పరిగణించాలని నాడు కోర్టు స్పష్టం చేసింది.

### ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు):

ఒకే వెనుకబడిన తరగతిలో అత్యంత వెనుకబడిన వారు, బాగా అభివృద్ధి చెందిన వారు ఉన్నప్పుడు... ఇద్దరినీ ఒకేలా చూడటం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రానికి విరుద్ధమని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. "రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొంది ఒక తరం సామాజిక, ఆర్థిక సాధికారిత సాధించిన తర్వాత... తమ తర్వాతి తరానికి అదే రిజర్వేషన్లు అవసరమా లేదా అనే విషయాన్ని ఆయా కుటుంబాలు స్వచ్ఛందంగా పునఃపరిశీలించుకోవాలి."

### సుప్రీంకోర్టు ధర్మాసనం.

సివిల్ సర్వెంట్ల పిల్లలకు కోటా ఎందుకు వద్దు? (శాస్త్రీయ, సామాజిక ఆధారాలు) సామాజిక శాస్త్రవేత్తల అధ్యయనాలు, వివిధ కమిషన్ల నివేదికల ప్రకారం సివిల్ సర్వెంట్ల (ఐఏఎస్, ఐపీఎస్ తదితర) పిల్లలకు రిజర్వేషన్లు కల్పించకపోవడానికి బలమైన శాస్త్రీయ కారణాలు ఉన్నాయి:

### సామాజిక మూలధనం :

ఐఏఎస్ అధికారుల పిల్లలు దేశంలోనే అత్యుత్తమ పాఠశాలలు, వసతులు, విద్యా వాతావరణంలో పెరుగుతారు.

వీరికి సమాజంలో అపారమైన గౌరవం, నెట్‌వర్కింగ్ లభిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లోని లేదా నిరుపేద వెనుకబడిన తరగతుల పిల్లలతో వీరికి ఏమాత్రం పోలిక ఉండదు.

### వనరుల గుత్తాధిపత్యం:

ఒకే వర్గంలో ధనిక, విద్యావంతులైన కుటుంబాల పిల్లలే పదేపదే రిజర్వేషన్ల ద్వారా ఐఏఎస్, ఐపీఎస్ లేదా వైద్య, సాంకేతిక సీట్లను సాధిస్తుంటే... అదే వర్గంలోని నిరుపేదలు, అట్టడుగున ఉన్నవారు పోటీ పడలేక వెనుకబడిపోతున్నారు. దీనివల్ల రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొద్దిమందికే పరిమితమవుతున్నాయి. సమతుల్యత అవసరం: సమాజంలో అసమానతలను తొలగించడమే రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం. ఒక కుటుంబం ఉన్నత స్థాయికి చేరిన తర్వాత వారి సామాజిక వెనుకబాటుతనం పూర్తిగా తొలగిపోతుందని, అందువల్ల అక్కడ 'సమతుల్యత' (Balance) పాటించాలని కోర్టు గుర్తుచేసింది.

### వ్యవస్థ మారాలి.. ఎవరికి వారు ఆలోచించుకోవాలి!

ప్రభుత్వాలు క్రీమీలేయర్ పరిమితులను విధిస్తూ జీవోలు జారీ చేసినా, వాటిని సవాల్ చేస్తూ కోర్టులను ఆశ్రయించడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశంలో రిజర్వేషన్ల ఫలాలు నిజమైన అర్హులకు, నిరుపేదలకు చేరాలంటే... ఉన్నత స్థానాల్లో ఉన్నవారు తమ హక్కులను వదులుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# జి.హెచ్.ఎం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సాబ్ ఏ క్యా హై..?




**అవినీతికి పాల్పడిన వ్యక్తి మహమ్మద్ సలీం..**

చర్యల నివేదిక (ATR) ఇవ్వాలని ఫోరమ్ ప్రతినిధులు కోరగా, ప్రధాన కార్యాలయంలోని కొందరు అధికారులు పారదర్శకతకు గూటం పడుతున్నారు.

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌కు చెందిన అధికారులు హరి రతన్ (ఏఎంసీ), శంకరయ్య, బాలాజీ అనే అధికారులు సమాచారం ఇవ్వకుండా బాధితులను వేధిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

### అధికారుల నిర్లక్ష్యపు మాటలు ఇవే:

**"నీకు చర్యల నివేదిక ఇవ్వాల్సిన అవసరం మాకు లేదు."**
**"మేము రిపోర్ట్ ఇవ్వము, ఏం చేసుకుంటావో చేసుకో.**
**"పై అధికారికి ఫార్వార్డ్ చేశాం, తర్వాత వాళ్లే చూసుకుంటారు."**
అంటూ సదరు అధికారులు బాధ్యతారాహిత్యంగా, అవమానకరంగా మాట్లాడటమే కాకుండా.. ఫోన్ కాల్స్‌కు కూడా స్పందించడం లేదని ఫోరమ్ ప్రతినిధులు మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం: బాధితుల ఆవేదన.

ప్రజా ప్రయోజనాల కోసం ఒక పౌరుడు లేదా స్వచ్ఛంద సంస్థ ఫిర్యాదు చేసినప్పుడు, దానిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుంది. కానీ జీహెచ్ఎంసీ అధికారులు పాత పద్ధతుల్లోనే వ్యవహరిస్తూ సమాచారాన్ని తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై వారు క్రింది డిమాండ్లను లేవనెత్తారు

**తక్షణ నివేదిక:** అవినీతి ఉద్యోగిపై తీసుకున్న పూర్తి స్థాయి చర్యల నివేదికను (ATR) వెంటనే బహిర్గతం చేయాలి.

**అధికారులపై విచారణ:** సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ప్రవర్తించిన హరి రతన్, శంకరయ్య, బాలాజీలపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

**క్రిమినల్ కేసులు:** ప్రభుత్వ పెన్షన్ నిధులను దారి మళ్లించిన బాధ్యులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

### వ్యవస్థలో మార్పు:



**అవినీతిని ప్రోత్సహిస్తున్న జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ అడ్మిన్ శంకరయ్య..**

జీహెచ్ఎంసీ ప్రజా ఫిర్యాదుల (గ్రీవెన్స్) విభాగంలో పారదర్శకత పెంచాలి. ఈ అవినీతి బాగోతాన్ని, అధికారుల అహంకార వైఖరిని ప్రజల ముందుకు తీసుకువచ్చి న్యాయం జరిగేలా చూసేందుకే మీడియాను ఆశ్రయించినట్లు ఫోరమ్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# మాదాపూర్‌లో భూవివాదం

**- వైఎస్ షర్మిల పేరుతో బెదిరింపులు..**

**- మీడియా ముందుకు బాధితుడు పల్లెపు నర్సింగ్ రావు....**




**మాదాపూర్ (భారత శక్తి)** సర్వే ఆఫ్ ఇండియా పరిధిలోని తన స్థలానికి సంబంధించి కొందరు వ్యక్తులు రాజకీయ అండదండలతో బెదిరింపులకు గురిచేస్తున్నారని బాధితుడు పల్లెపు నర్సింగ్ రావు ఆరోపించారు. వైఎస్ షర్మిల పేరు చెప్పి తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈరోజు అక్రమంగా స్థలంలోకి చొరబడి కాంపౌండ్ వాల్‌ను, సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేశారని ఆయన మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలోని 1996 సొసైటీకి చెందిన జీపీఏ (ఉఖం) హోల్డర్ వద్ద 1996లోనే మొత్తం 1200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 600 గజాల స్థలం పల్లెపు పుష్పలత పేరుపై, మరో 600 గజాల స్థలం చంద్రకళ పేరుపై రిజిస్టర్ అయి ఉంది. ఈ భూమిని డెవలప్‌మెంట్ నిమిత్తం సత్యనారాయణ రెడ్డి అనే బిల్డర్‌కు అప్పగించారు. ఈ స్థలానికి సంబంధించి 2008లోనే ఎల్ఆర్ఎస్ (ఒఖీూ) ప్రక్రియ పూర్తయింది. గతంలో దేవాదాయ శాఖ ఈ భూమిపై క్లెయిమ్ చేసినప్పటికీ, ప్రభుత్వం దీనిని మిగులు భూమిగా గుర్తిస్తూ 1200 గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించి (ఖీవణబీశ్రీజీతీతిళివ) ఇచ్చిందని నర్సింగ్ రావు స్పష్టం చేశారు. తమ డ్రైవర్ కూడా ఇక్కడే నివాసం ఉండేవాడని, ఈ స్థలాన్ని గతంలో 15 ఏళ్ల పాటు లీజుకు కూడా ఇచ్చామని, దీనికి సంబంధించిన కరెంట్ బిల్లులు కూడా తమ వద్ద ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ స్థలానికి నార్త్ ఫేసింగ్‌లో 40 ఫీట్లు, ఈస్ట్ ఫేసింగ్‌లో 30 ఫీట్ల రోడ్డు సదుపాయం ఉందని వివరించారు. గత ఏడాది కాలంగా రామారావు అనే వ్యక్తి వచ్చి ఈ స్థలంలో తన భూమి ఉందంటూ గొడవకు దిగుతున్నాడని బాధితుడు ఆరోపించారు. ఈ వివాదంలో కరీంనగర్‌కు చెందిన సురేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రాజగోపాల్ భార్య మరియు ఆయన కొడుకు పాత్ర ఉందని నర్సింగ్ రావు పేర్కొన్నారు. అండర్ గ్రౌండ్‌లో ఉండే సత్యం అనే వ్యక్తి ముఠాతో పాటు, సురేందర్ రెడ్డి కూడా తను నేరుగా బెదిరించాడని చెప్పారు. తాజాగా ఈరోజు కొంతమంది వ్యక్తులు అక్రమంగా స్థలంలోకి చొరబడి, అక్కడున్న కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి, సాక్ష్యాలు లేకుండా సీసీటీవీ ఫుటేజ్ కెమెరాలను పగలగొట్టారని మండిపడ్డారు. అంతేకాకుండా, సదరు స్థలంలో వైఎస్ షర్మిల పేరుతో బోర్డు పెట్టి, తనను షర్మిల ఆఫీసుకు రావాలంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని ఆయన మీడియాకు వెల్లడించారు. రాజగోపాల్, సురేందర్ రెడ్డి ఇద్దరూ కలిసి తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి వ్యవహారంలో తాము ఎలాంటి తప్పు చేయలేదని, అన్ని రకాల ప్రభుత్వ పత్రాలు, జీపీఏ రికార్డులు తమ వద్దే ఉన్నాయని నర్సింగ్ రావు స్పష్టం చేశారు. అవసరమైతే కోర్టులోనే తేల్చుకుంటామని, న్యాయం తమవైపే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అక్రమ చొరబాటు, దౌర్జన్యం మరియు బెదిరింపులపై మొదటిసారిగా పోలీసులకు ఫిర్యాదు చేసి, సమాచారం అందించినట్లు ఆయన వెల్లడించారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితుడు డిమాండ్ చేశారు.

## జగన్‌కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు

లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... సొంత జిల్లాను, సొంత నియోజకవర్గాన్ని కూడా ఆయన మోసం చేశారు. 2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్మోహన్ రెడ్డి. తొలుత గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలివేటు బయటకు వచ్చింది. తర్వాత దొంగపేపర్ లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. తర్వాత జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైకాపాకు ముద్దుగా గొడ్డలిపార్టీ అని పేరుపెట్టాం. రపరపా అన్నది వారే కదా. జగన్ సినిమా చూపిస్తే ఎండ్ కార్డు వేసే బాధ్యత మా కేడర్ ది. జగన్ నటనకు ఖచ్చితంగా భాస్కర్ అవార్డు గ్యారంటీగా వస్తుంది. ఆ నటన చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. బయట ముద్దులు పెట్టి, లోపల గొడ్డలి పోటువేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, మాపై కేసు పెడతామని బెదిరిస్తారా, ప్రతిపక్షంలోనే మేం భయపడలేదు, ఇప్పుడు కేసులకు భయపడతామా? రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారు. త్వరలో ఆయన టైమ్ కూడా వస్తుంది, చట్టాలు ఉల్లంఘించిన వారిని వదిలేది లేదు. ఎవరూ ఆయనను కాపాడలేరు. 2029 లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభంప్రజలంతా గుండెపై చేయివేసుకొని ఆలోచించండి. జగన్ సిఎంగా ఉండగా కడపకు ఒక్క పరిశ్రమ తెచ్చారా, ఒక్క సాగునీటి ప్రాజెక్టు తెచ్చారా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకున్నారా? యువగళం పాదయాత్ర సమయంలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ. లక్షకోట్ల పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం.

# నారా లోకేశ్ వర్సెస్ చిదంబరం..

**విజయవాడ, (భారత శక్తి)** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి. చిదంబరం , ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ మధ్య జరిగిన ఎక్స్ యుద్ధం చర్చనీయాంశమైంది. డీలిమిటేషన్ వల్ల దక్షిణ భారతదేశ ప్రాతినిధ్యం తగ్గిపోతుందన్న ఆందోళన తో రాజ్యాంగంలోని అధికరణం 81, 1971 జనాభా లెక్కల ప్రాతిపదికను ఉటంకిస్తూ ఈ వాదోపవాదాలపై పలువురు తమ వాదన వినిపిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల బలం తగ్గిపోతుందంటూ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ చేసిన వ్యాఖ్యలపై చిదంబరం స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. నా యువ మిత్రుడు నారా లోకేష్ కొంచెం లెక్కలు సరి చూసుకోవాలి అంటూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని మార్చకుండా పునర్విభజన చేపడితే, ఉత్తరాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన వాటి సీట్లు పెరుగుతాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాల సాపేక్ష బలం దెబ్బతింటుందని ఆయన వాదించారు. బీజేపీ ప్రతిపాదించిన 50% సీట్ల పెంపు కేవలం ఒక భ్రమ అని, అది దక్షిణాది సీట్ల శాతాన్ని కాపాడలేదని చిదంబరం విశ్లేషించారు. చిదంబరం ట్వీట్‌కు నారా లోకేష్ అంతే దీటుగా సమాధానమిచ్చారు. రాజ్యాంగం ప్రకారం 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉన్న సీట్ల స్తంభన 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల అనంతరం ముగుస్తుందని గుర్తు చేశారు. ఈ స్తంభన తొలగిన తర్వాత నియోజకవర్గాల మార్పు అనివార్యమని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ఉండేందుకే ఎన్డీయే ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు ద్వారా సీట్ల సంఖ్యను దామాషా పద్ధతిలో పెంచాలని ప్రయత్నించిందని పేర్కొన్నారు. ఇంతటి మేధావి అయిన మీకు ఈ విషయం తెలియదా దక్షిణాది ప్రయోజనాలను పణంగా పెట్టి కాంగ్రెస్ ఎందుకు ఈ బిల్లును వ్యతిరేకించింది అంటూ లోకేష్ ఎదురుదాడికి దిగారు. లోకేష్ కౌంటర్ కు షర్మిల స్పందించారు. నారా లోకేష్ కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ చర్చ అంతా ఆర్టికల్ 81 చుట్టూ తిరుగుతోంది. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల కంటే, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ ఎంపీ సీట్లు దక్కడం వల్ల పార్లమెంటులో దక్షిణాది వాయిస్ తగ్గిపోతుందనేది ప్రధాన ఆందోళన. చిదంబరం వాదన ప్రకారం.. ఏపీకి సీట్లు పెరిగినా దేశవ్యాప్తంగా పెరిగే సీట్లతో పోలిస్తే దక్షిణాది వాటా తగ్గుతుంది. అసలు పునర్విభజన బిల్లునే వ్యతిరేకించడం వల్ల కాంగ్రెస్ దక్షిణాదికి ఎలా మేలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ట్వీట్ల యుద్ధం కేవలం ఇద్దరు నేతల మధ్య జరిగిన చర్చ మాత్రమే కాదు, ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ, దక్షిణాది ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని చెబుతూనే, కేంద్రం ప్రతిపాదించిన మెకానిజమే పరిష్కారమని నమ్ముతోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లులోని మేథమెటికల్ ఇల్యూజన్ ను ఎత్తిచూపుతూ దక్షిణాది ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.

# ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

పర్వతారోహకులు బేస్‌కు తిరిగి వస్తుండగా కుప్పకూలిపోయారని చెప్పారు. మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. వారు కిందకు దిగుతున్న సమయంలో తీవ్రంగా అలసిపోయారని, రక్షించేందుకు గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. పర్వతం దిగుతున్న సమయంలో సందీప్ ఆరే అనే వ్యక్తి మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందం పర్వత శిఖరాన్ని చేరుకుని తిరిగి వస్తుండగా అరుణ్ కుమార్ తివారీ అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

# మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త

వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా

ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్, చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్, ఎనగందుల శంకర్, సునర్కాని శ్యామ్, సునార్కని మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి, జంపాల శ్యామ్, నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారుర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టియుడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ కార్యవర్గం మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, మెమొంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో జర్నలిస్టులు ఐకమత్యంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జర్నలిస్టులో సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్య అయిన ఇళ్ల స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంచి శుభవార్త వెలువడనుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిసి మెమంటో అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్, కార్యదర్శి చిదురాల వాసు, ఉపాధ్యక్షులు బిక్కనూరి సుమన్, చింతల దేవేందర్, ఆలుగొండ రమేష్, ఎనగందుల శంకర్, సునర్కాని శ్యామ్, సునార్కని మల్లేష్. హబీబ్ ఖాన్ కొత్తగట్టు నరసింహచారి, జంపాల శ్యామ్, నాయకపు రాజు సుంకరి సంపత్ రావు, గాదె సుమన్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి

కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. పండిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తున్నది. ఇవాళ సెక్రటేరియట్ ముందు వడ్లు పోసి నిరసన తెలిపాం. ఇది శాంపిల్ మాత్రమే... వానలు పడే లోపే కొనుగోళ్లను పూర్తిచేయకపోతే... తెలంగాణ రక్షణ సేన రంగంలోకి దిగుతుంది. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణలో తిరగలేని పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

ప్రభుత్వం కేవలం డ్రామా మాత్రమే చేస్తుంది. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలి. 75 శాతం ఫార్మా సిటీ ఉండి, 25 శాతం మిగతావి ఉండాలి. కానీ 75 శాతం మిగతా వ్యాపారం, కేవలం 25 శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారు.. ఇది చట్ట ప్రకారం చెల్లదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. మేము ప్రభుత్వంలోకి వచ్చాక ఫ్యూచర్ సిటీని 100 శాతం రద్దు చేస్తాం. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తాం.. ఇది నా మాట కాదు, పార్లమెంట్ చట్టం ఇదని అన్నారు. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నర ఏళ్లు గడిచిపోయింది.. చివరి సంవత్సరం ఎన్నికలు ఉంటాయి. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెట్టి బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందని ఇలా చేశారు. వాళ్ళు ఏమి చేసినా నడవదు... నిలబడదు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుందని అయన స్పష్టం చేసారు.

## రేవంత్, బండి సంజయ్ ఇద్దరూ తోడు దొంగలే..

నిందితుడిని పట్టుకోవాల్సింది పోయి.. 9 రోజులు రాచమర్యాదలు చేసి కాపాడిన వెధవలు ఎవరు? రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరూ తోడుదొంగల మాదిరిగా మారి కేసును పక్కదారి పట్టించాలని చూస్తున్నారని అన్నారు. హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో, దిక్కులేక చివరకు నిందితుడు లొంగిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు మీ ఇద్దరి డ్రామాలు, అరెస్ట్ నాటకాలు ఎవరూ నమ్మరు. ఈ రాష్ట్రంలో ఆడబిడ్డలందరూ మీ మొహం మీద ఉమ్మేతున్నారు. ఈ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తోడుదొంగల రాజకీయాలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు..

## కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

టన్నుల చెత్త ఒకే దగ్గర జమ అయ్యే విధానం ఎక్కడ లేదు. ఈ చెత్తను రీసైకిల్ చేస్తామని ప్రభుత్వంతో రాంకీ సంస్థ చేసుకున్న ఒప్పందం అమలు చేయడం లేదు. దీనివల్ల 40 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చెరువులన్నీ కూడా నాశనం అయ్యాయి. భూగర్భ జలాలు విషతుల్యం అయ్యాయి. లక్షల మంది ప్రజల ఆరోగ్యం గాలిలో కలిసిపోయింది. కడుపుతో ఉన్నవారికి అబార్షన్లు అవుతున్నాయి. పశు సంపద చనిపోతుంది. వాతావరణ సమతుల్యత దెబ్బతిన్నది. మనిషి నివసించలేని ప్రాంతంగా మారిపోయిందని అన్నారు. జీరో డిస్చార్జ్ ఉంటుందని, కాలుష్యం ఉండదనే.. కండిషన్స్ అన్ని తుంగలో తొక్కబడ్డాయి. గాలి నీరు ధ్వని కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యం పాడయింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ని కలిసాము. మీరు ఈ ప్రాంత ఎంపీగా పనిచేశారు జవహర్ నగర్ డంప్ యార్డ్ సమస్య మీద మీకు సంపూర్ణ అవగాహన ఉంది.. ఇప్పుడు మీరు సమస్య తీర్చే స్థానంలో ఉన్నారు.. ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలు తిరిగి టెక్నాలజీ చూసి వస్తున్నారు.. బాలాజీ నగర్ లో ఈ దంపు యార్డు నుంచి ఈ ప్రజలకు విముక్తి ఉందా లేదా ? అని అడిగాము. అఖిలపక్ష నాయకులు రాంకీ అధికారులు ప్రభుత్వ అధికారులతో మాట్లాడమని చెప్తే నిన్న ఈరోజు సమావేశాలు ఏర్పాటు చేశాము. క్షేత్ర స్థాయి పరిశీలన చేశాము. కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డితో కలిసి రాంకీ ప్రతినిధులతో పరిశీలన చేశాము. దీనిమీద మూడు రోజుల్లో ఒక రిపోర్ట్ తయారు చేయమని ఆదేశించాము. రిపోర్ట్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో భేటీ అయి శాశ్వత పరిష్కారం కనుగొనడం.. ఒకే దగ్గర చెత్త వేయడం కాకుండా పదిచోట్ల వేయడం ద్వారా కాలుష్యం లేకుండా చూడడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. రాజకీయాలతో సంబంధం లేకుండా శాశ్వత పరిష్కారం అందిస్తామని అన్నారు. భారతీయ జనతా పార్టీ జవహర్ నగర్ డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తుంది. అనేక కేసులు అయ్యాయి, మా వాళ్ళు జైలు పాలు కూడా అయ్యారు. నేను ఈ ప్రాంత ఎంపీగా శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకుంటాము. చెత్త సేకరణ నిర్వహణ రాంకీ సంస్థ చేస్తుంది. కానీ ప్రతిరోజూ వచ్చే చెత్తలో సగం కూడా రీసైకిల్ చేయడం లేదు. దీనివల్ల చెత్త పేరుకుపోతుంది, దాని నుండి వచ్చే చెడు నీటితో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. జేఏసీ లు పోరాటం చేస్తున్నాయి కానీ పెద్ద పెద్ద లాయర్లను పెట్టుకొని తప్పుడు రిపోర్ట్స్ ఇచ్చి బయటపడుతున్నారు తప్ప వీరికి నిజాయితీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆఅఅ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఎఓఅ చైర్మన్ బొమల్లపెల్లి నరసింహ, జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య, శాంతి కోటేశ్ గౌడ్, బుద్ధి శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఏంఅ నాయకులు, జవహర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

భారత శక్తి
VOICE OF INDIAN

## జెన్-జెడ్ ఉద్యమంగా కాక్రోచ్ జనతా పార్టీ

ఒక వ్యక్తికి వచ్చే కోపం.. పదిమందికి వస్తే అది ఉద్యమంగా మారుతుంది. ఆ తర్వాత అనేక గళాలు దానికి తోడైతే అప్పుడు దాన్ని తీవ్రత మారిపోతూ ఉంటుంది. ఇటువంటి ఉద్యమాలు ఈ ప్రపంచంలో చాలా జరిగాయి. చాలా మార్పులకు కారణమయ్యాయి. వ్యక్తులను దించేశాయి. వ్యవస్థలను మార్చేశాయి. నిద్రాణమైన సమాజాన్ని చైతన్యవంతం చేశాయి. అందుకే ఆగ్రహం అనేది ఒక వ్యక్తిలో అర్థవంతంగా కలిగితే కచ్చితంగా అది వ్యవస్థను మారుస్తుందని నిపుణులు అంటుంటారు.మనదేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరుద్యోగ యువతను బొద్దింకలుగా పోల్చారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ప్రచారం వేరే విధంగా మొదలైంది. కాక్రోచ్ అని సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు జనరేషన్ జెడ్ లో ఆగ్రహాన్ని కలిగించాయి. ఆ తర్వాత సామాజిక మాధ్యమాలలో క్యాంపెయిన్ మొదలైంది. ఆ ఉద్యమం ఇప్పుడు ప్రకంపనలకు దారితీస్తోంది.. ఏకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటయింది. కాకపోతే అది సోషల్ మీడియాలో మాత్రమే. ఈ పార్టీకి వ్యవస్థాపకుడిగా అభిజిత్ దీప్కేసోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే పేరు వినిపిస్తోంది. అదే కాక్రోచ్ జనతా పార్టీ. ఈ సెటైరికల్ వెబ్‌సైట్ కొద్దిరోజుల్లోనే 'బొద్దికల పార్టీ'గా భారతదేశంలోని సోషల్ మీడియాలో సంచలనాలు నమోదు చేస్తోంది. అభిజిత్ దీపక్ అనే వ్యక్తి కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు, కన్వీనర్ అని ఆ పార్టీ వెబ్‌సైట్ చూపుతోంది. అయితే, ఇది ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త సంచలనాలు నమోదు చేస్తుంది.ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే జనాలు ఓట్లు వేయాలి.. ప్రత్యర్థి పార్టీకి మించి ఓట్లు వస్తేనే అధికారాన్ని దక్కించుకోవడానికి సాధ్యమవుతుంది. అలాకాకుండా కేవలం సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను చూసి అధికారంలోకి వస్తామనుకుంటే అంతకు మించిన భ్రమ ఇంకొకటి ఉండదు. సోషల్ మీడియా ప్రామాణికమైతే ఇన్స్టాగ్రామ్ లో విరాట్ కోహ్లీకి 100 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. అలాంటప్పుడు ఆయన మన దేశానికి ప్రధానమంత్రి కావాలి కదా..కొంతమంది ఏదో ఆగ్రహంలో పెట్టిన కాక్రోచ్ జనతా పార్టీ.. ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఏకంగా బిజెపి పార్టీకి మించిన ఫాలోవర్స్ ను సంపాదించుకొని కలకలం రేపుతుంది. దీనిని చాలామంది జనరేషన్ జెడ్ తరంలో రగిలిన ఉద్యమం అని పిలుస్తున్నారు. ఇది సార్వత్రిక ఎన్నికల్లో పెను మార్పుకు నాంది పలుకుతుందని జోస్యం చెబుతున్నారు. సాధారణంగా ఇటువంటి సంచలన విషయాలు తెరపైకి వచ్చినప్పుడు.. కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు రకరకాలు వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఇలాంటివారు కొద్ది రోజులు మీడియాలో హల్చల్ చేస్తారు. ఆ తర్వాత జనం మర్చిపోతారుమనదేశంలో ప్రజాస్వామ్యానికి ఒక విలువ ఉంది. దానికంటూ బలమైన నిర్మాణం ఉంది. అధికారంలో ఉన్న పార్టీ తప్పు చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అధికారాన్ని కట్టబెడతారు. ఒకవేళ రెండు పార్టీలు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకోకపోతే.. మూడో పార్టీకి అధికారాన్ని దక్కేలా చేస్తారు. అంతేతప్ప సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ఆధారంగా అధికారాన్ని కట్టబెట్టరు.. తాత్కాలిక ఆవేశాలు వేరు.. దీర్ఘకాలిక ప్రణాళికలు వేరు. రెండు కూడా ఒకే విధంగా ఎప్పుడూ ఉండవు. ఇక కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో పాకిస్తాన్ హస్తము ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.. ఎప్పుడైతే ఈ పార్టీకి ఇన్స్టాగ్రామ్ లో విపరీతమైన ఫాలోవర్స్ నమోదయ్యారో.. అప్పుడే కొంతమంది దీని వెనక ఏదో జరుగుతోందని అనుకున్నారు. దానికి తగ్గట్టుగానే పరిశోధన మొదలుపెట్టారు. చివరికి అసలు నిజాన్ని బయటపెట్టారు.కాక్రోచ్ జనతా పార్టీ ని అనుసరిస్తున్న ఫాలోవర్స్ లో పాకిస్తాన్ నుంచి 49 శాతం, అమెరికా నుంచి 14 శాతం, బంగ్లాదేశ్ నుంచి 14%, ఇండియా నుంచి తొమ్మిది శాతం, యూకే, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఇతరులు మూడు శాతం, యూఏఈ నుంచి రెండు శాతం అనుసరిస్తున్నారు. దీని వెనక కుట్ర కోణం ఉందని.. అందువల్లే ఓవర్ నైట్ లో కాక్రోచ్ జనతా పార్టీకి ఈ స్థాయిలో ఫాలోవర్స్ ఉన్నారని సోషల్ మీడియాలో బిజెపి అనుకూల వ్యక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.దేశంలో నిరుద్యోగ యువతను ఉద్దేశించి 'నిరుద్యోగ బొద్దింకలు' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా తాజా గా 'ఎక్స్' వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పుట్టికొచ్చింది. ఈ నెల 16న 'ఆప్' మాజీ రాజకీయ వ్యూహకర్త అభిజీత్ దిప్కే వ్యంగ్యపూరితంగా ఆ ఖాతాను ప్రారంభించారు. ఖాతా ప్రారంభమైన రెండు రోజు ల్లోనే, దేశవ్యాప్తంగా లక్షల మంది యువ త ఖాతాను ఫాలో అయ్యారు.ముఖ్యంగా ఖాతాకు 'జెన్‌జెడ్' మద్దతు అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నిఘావర్గాలు ఆ ఖాతాను తొలగించాయి. మై భీ కాక్రోచ్ (నేను కూడా బొద్దికనే) అనే నినాదంతో కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యలను వ్యంగ్యంగా, హాస్యంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్షలాది మందిని ఆకర్షిస్తోంది. కొద్దిరోజుల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పేజీ ఏకంగా 12.7 మిలియన్ల పైగా ఫాలోవర్లను సంపాదించుకుని ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారింది. యూట్యూబ్ సెన్సేషన్, బీజేపీ విధానాలను విమర్శించే ధ్రువ్ రాఠీ కూడా తాను ఆ పార్టీలో చేరతానంటూ ప్రకటించారు.వార్తా సేవలుకాక్రోచ్ జనతా పార్టీని స్థాపించింది అభిజీత్ దీప్కే. దీంతో ఎవరీ అభిజీత్ దీప్కే అని నెటిజన్లు వెతుకుతున్నారు. అభిజీత్ మహారాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీ నగర్ కు చెందిన వ్యక్తి. అతను పూణెలో జర్నలిజం చదివాడు. ఆ తరువాత ఇంట్లోనే పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రిపేరయ్యాడు. బోస్టన్ యూనివర్శిటీలో పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేయడానికి అమెరికా వెళ్లాడు. 2020 నుంచి 2022 వరకు ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా సిబ్బందిలో ఉద్యోగిగా పనిచేశాడు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రచారం కోసం వైరల్ మీమ్ ఆధారిత కంటెంట్ ను రూపొందించడంలో కీలక భూమిక పోషించినట్లు తెలిసింది.

కాక్రోచ్ జనతా పార్టీని ఏర్పాటు చేసి.. ఆ పార్టీ కోసం ఒక వెబ్ సైట్ తోపాటు ఇన్ స్టాగ్రామ్, ట్విటర్ వంటి సోషల్ మీడియా ఖాతాలను సైతం ఏర్పాటు చేశాడు. ఇందులో దీప్కే పెట్టిన మొదటి పోస్టు 'బయట ఉన్న 'బొద్దింకలు' అందరి కోసం ఒక కొత్త వేదికను ప్రారంభిస్తున్నాను. నిరుద్యోగులు, సోమరులు, నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవారందరూ ఈ పార్టీలో చేరేందుకు అర్హులు' అని సదరు పోస్టులో పేర్కొన్నాడు'. అంతటితో ఆగలేదు.. అదే రోజు పార్టీ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు.ఈ జెన్-జెడ్ ఉద్యమం నేపాల్ లేదంటే బంగ్లాదేశ్‌లో జరిగినట్లుగా మారుతుందా అని చాలా మంది పాత్రికేయులు నన్ను అడుగుతున్నారు. నేను ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. అటువంటి పోలికలు చేస్తూ భారతదేశంలోని జెన్-జెడ్‌ను అవమానించవద్దు. వారిని తక్కువ అంచనా వేయవద్దు. చాలా మంది అనుకున్నదానికంటే ఈ దేశ యువత చాలా పరిణతి, అవగాహన, రాజకీయ చైతన్యం కలిగి ఉన్నారు. వారు తమ రాజ్యాంగ హక్కులను అర్థం చేసుకున్నారు. శాంతియుత, ప్రజాస్వామ్య మార్గాల ద్వారా తమ అసమ్మతిని వ్యక్తం చేస్తారు. దయచేసి, వారిని కించపరచవద్దు. ఈ యువతలో చాలా మంది ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న వారి కంటే చాలా ఎక్కువ విద్యావంతులు, విషయ పరిజ్ఞానం కలవారు ఉన్నారంటూ అభిజీత్ దీప్కే పేర్కొన్నాడు. మహిళలకు రాజకీయాల్లో, క్యాబినెట్‌లో 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలి.

పార్టీలు మారే (ఫిరాయించే) ప్రజాప్రతినిధులపై 20 ఏళ్ల పాటు పోటీ చేయడానికి వీలు లేకుండా నిషేధం విధించాలి. మెయిన్‌స్ట్రీమ్ మీడియా యాంకర్ల బ్యాంక్ ఖాతాలను, వారి వెనుక ఉన్న కార్పొరేట్ శక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.ఎన్నికల ముందు ఓటర్ల జాబితా నుండి అర్హులైన ఓటర్లను తొలగిస్తే.. అందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా పరీక్షల్లో జరిగే మోసాలు, పేపర్ లీకేజీలపై గట్టిగా గళం విప్పాలి.. కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారిన ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' రానున్న భవిష్యత్తులో నిజమైన రాజకీయ పార్టీగా అవతరిస్తుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఏది ఎలా ఉన్నా.. ప్రస్తుతం యువతరం తమ నిరసనను డిజిటల్ రూపంలో వ్యక్తం చేయడానికి ఈ కాక్‌రోచ్ జనతా పార్టీ ఒక సరికొత్త వేదికగా నిలిచింది. త్వరలోనే ఈ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, విధివిధానాలపై ఒక ఆన్‌లైన్ జెన్ జీ సదస్సు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే ప్రకటించారు.

# ఓటరు జాబితా సవరణకు అఖిలపక్షం ఏకం!

**- జూన్ 15 నుంచి ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) షెడ్యూల్**
**- సర్వేకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పిలుపు**
**- ప్రజాస్వామ్య బలోపేతానికి రాజకీయ పార్టీలు నడుం బిగించాలి**





బడంగ్‌పేట్, మే 22: భారత శక్తి, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని బడంగ్‌పేట్ సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య కోరారు. జూన్ 15 నుండి ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంపై సర్కిల్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక వివిధ పార్టీల నాయకులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### - అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితాల సవరణ అత్యంత కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, తప్పులను సరిదిద్దడం, చిరునామాల మార్పులు, చేర్పులను గడువులోగా పూర్తి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఒకే ఇంట్లో ఎక్కువ మంది ఓటర్లు ఉన్నా, పేర్లలో దొర్లిన తప్పులను సరిచేసుకోవడానికి ఇది మంచి అవకాశమని తెలిపారు. "ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరం. ఇందులో ప్రతి పౌరుడు, రాజకీయ పక్షాలు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలి."

వి. సమ్మయ్య, డిప్యూటీ కమిషనర్

### - ప్రచారంలో పార్టీల పాత్ర కీలకం

క్షేత్రస్థాయిలో ప్రజలకు ఈ ప్రత్యేక సవరణపై అవగాహన కల్పించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ కమిషనర్ అభిప్రాయపడ్డారు. తమ తమ పరిధిలోని డివిజన్లు, వార్డుల్లో ప్రజలను చైతన్యపరిచి, సర్వే కోసం వచ్చే క్షేత్రస్థాయి సిబ్బందికి (బీఎల్ఓలు) పూర్తి సహకారం అందించేలా చూడాలని కోరారు. ప్రజలు కూడా తమ వివరాలను సక్రమంగా అందించి, ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలన్నారు.

### - సహకరిస్తాం: అఖిలపక్ష నాయకులు

సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే సజావుగా సాగేందుకు, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేందుకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# జనగణనతోనే సంక్షేమ ఫలాలు

**- డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య**
**- బడంగ్‌పేట్ సర్కిల్-16లో ముమ్మరంగా సాగుతున్న జనాభా లెక్కల సేకరణ**
**- క్షేత్రస్థాయిలో పరిశీలించిన పురపాలక అధికారి**
**- తప్పుడు సమాచారం ఇవ్వొద్దు.. ప్రజలకు విజ్ఞప్తి**



బడంగ్‌పేట్: మే 22: భారత శక్తి, దేశాభివృద్ధికి, భవిష్యత్ సంక్షేమ పథకాల రూపకల్పనకు జనాభా లెక్కల సేకరణ (జనగణన) అత్యంత కీలకమని బడంగ్‌పేట్ పురపాలక సంఘం సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య తెలిపారు. సర్కిల్ పరిధిలో సాగుతున్న జనగణన ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. కుర్మల్‌గూడ ప్రాంతంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తున్న గణన సిబ్బంది, పర్యవేక్షకుల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు.

### - సిబ్బందికి కీలక ఆదేశాలు

విధుల నిర్వహణలో సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. సమాచార సేకరణ పురోగతి, ప్రజల నుంచి వస్తున్న స్పందన, సాంకేతిక అంశాలపై సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ప్రతి ఒక్కరి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఏ ఒక్క ఇల్లు, ఏ ఒక్కరి సమాచారం విస్మరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సేకరించే సమాచారంలో నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

- "ప్రజలు ఇచ్చే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. చట్టబద్ధమైన అవసరాలకు తప్ప దీనిని దేనికీ వాడరు. కాబట్టి ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా సిబ్బందికి సహకరించాలి."

**- వి. సమ్మయ్య, డిప్యూటీ కమిషనర్.**



### - ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో డిప్యూటీ కమిషనర్ మాట్లాడారు. విద్య, ఉపాధి, ఆర్థిక, నివాస పరిస్థితుల ఆధారంగానే ప్రభుత్వం భవిష్యత్తులో మౌలిక వసతులు, సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తుందని వివరించారు. అర్హులకు ఫలాలు అందాలంటే ప్రతి కుటుంబం ఖచ్చితమైన, నిజాయితీతో కూడిన సమాచారాన్ని అందించాలని కోరారు. తాగునీరు, విద్య, ఆరోగ్యం, రహదారులు, పారిశుధ్యం వంటి రంగాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఈ గణాంకాలే దిక్సూచి అని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో పురపాలక అధికారులు, పర్యవేక్షకులు, గణన సిబ్బంది, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు..

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలు.

**- పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి - వివిధ కాలనీలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**



పటాన్‌చెరు మే 22 భారత శక్తి ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు.. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం.. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురిలో మంచినీటి చలివేంద్రం ప్రారంభం



జగిత్యాల, మే 22( భారత శక్తి ప్రతినిధి): ధర్మపురి పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం వద్ద దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ప్రారంభించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ సంగనబట్ల దినేష్, వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న, కోఆప్షన్ సభ్యుడు రఫిక్, దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్, సభ్యులు అన్వర్, షబ్బు, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



జగిత్యాల, మే 22 ( భారత శక్తి ప్రతినిధి ): ధర్మపురి పట్టణం 8వ వార్డులో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో నూతన డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య సదుపాయాల మెరుగుదలకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సంఘనబట్ల దినేష్, వైస్ ఛైర్మన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్ జంజిరికాని సువర్ణ మరియు వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలలను కొనుగోలు చేయాలి

**- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్**



ములుగు జిల్లా ప్రతినిధి, మే 22 (భారత శక్తి): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం, మొక్కజొన్నలు ప్రతి పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ రాష్ట్ర సమితి నాయకులు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఉదయం 9 గంటలకు రోడ్డుపైకి చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎంతో కష్టపడి రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నవే తప్ప కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కైన రైస్ మిల్లర్లు అందినంత దోచుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే కొనుగోలు చేపట్టని పక్షంలో రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోళ్ల వెంకన్న, ముంజాల బిక్షపతి గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో 50 వేల మాదిగ ఓటర్లు

**-మాదిగల మహాశక్తి జండా ఎగరాలి**

**-మాజీ మంత్రి- మోత్కుపల్లి నరసింహులు**



సూర్యాపేట (భారత శక్తి ప్రతినిధి) మే 22: తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో మాదిగల ఓట్లు 50 వేలకు పైగానే ఉంటాయని రాబోయే ఎన్నికల్లో మాదిగల మహాశక్తి జండా ఎగరాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్, దయానందశీ, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 22: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఇప్పటికే 75 రోజులు పూర్తయ్యాయని, కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లా స్థాయి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతం శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.

**అనంతరం “జయ జయ హే తెలంగాణ” గీతంతో కార్యక్రమం ప్రారంభించారు.**

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రణాళిక ప్రకారంగా ముందుకు తీసుకువెళుతున్నారని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమావేశానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసి, అధికారులను అప్రమత్తం చేసి ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించి విజయవంతంగా కొనసాగడానికి కృషి చేసిన కలెక్టర్ ను అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే జూన్ 2న జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయడం జరుగుతుందని, , అలాగే జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటలు వేసి రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు వారిని ప్రోత్సహిస్తూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని , అంతర్ పంటలు వేసి లాభాలు పొందుతున్నారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటలు, కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతకు ముందు జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జుక్కల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతీ సంక్షేమ పథకం ప్రజలవద్దకు చేరాలని , అభివృద్ధిలో జిల్లాను ముందు వరసలో ఉండేలా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్, ఎసిఎల్బీ ఎన్ వి గిరి, మున్సిపల్ ఛైర్పర్సన్ ఉమారాణి, ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను

# అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 ( భారత శక్తి ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు మోటరైజడ్ వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానము ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఈ అంశాలపై రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సభ విజయవంతం

జగిత్యాల, మే 22( భారత శక్తి ప్రతినిధి ): జగిత్యాలలో నిర్వహించిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థలం కేటాయించామని మంత్రి వెల్లడించారు. కేంద్రీయ విద్యాలయంపై అపోహలు నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సన్న రకం వరికి బోనస్ వంటి పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న, 2.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి



కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, రాష్ట్ర గిరిజన శాఖ కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ



చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చొద్దు: ధర్మపురి ఎస్సై జి. మహేష్



జగిత్యాల, మే 22( భారత శక్తి ప్రతినిధి) వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను కాల్చవద్దని ధర్మపురి ఎస్సై జి. మహేష్ రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.
అలాగే భూమి సారవంతత తగ్గిపోవడం, డ్రిప్ పైపులు, మోటార్లు వంటి వ్యవసాయ పరికరాలు దగ్ధమయ్యే ప్రమాదం ఉందన్నారు. వరి కొయ్యలు కాల్చితే చట్టపరమైన చర్యలు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# డి-అడిక్షన్ సెంటర్ ను సందర్శించిన డిసిపి ఏ. భాస్కర్

**- గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 (భారత శక్తి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌ను శుక్రవారం రోజున మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, ఏసీపీ ఆర్.ప్రకాష్ కలిసి సందర్శించారు.మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న యువకులతో డిసిపి మాట్లాడి,వారి ఆరోగ్య పరిస్థితి,చికిత్స విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని గౌరవ కోర్టు ఆదేశాల మేరకు 15 రోజుల పాటు డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తున్నామని తెలిపారు.ఇక్కడ వారికి వైద్య చికిత్సతో పాటు మానసికంగా మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మంచిర్యాల జోన్ పరిధిలో 19 మందికి నార్కోటిక్ పరీక్షలు నిర్వహించి,పాజిటివ్ వచ్చిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు తరలించినట్లు వెల్లడించారు.గంజాయి సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అలాగే గంజాయి సేవించే వారిని గుర్తించి వారిని ఆ అలవాటు నుంచి దూరం చేస్తే సరఫరా కూడా తగ్గే అవకాశముందని డిసిపి అన్నారు.తల్లిదండ్రులు,పెద్దలు తమ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీసులు స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి నార్కోటిక్ పరీక్షలు నిర్వహిస్తారని, పాజిటివ్ వచ్చిన వారిని డి-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తామని తెలిపారు.అయితే చికిత్స తర్వాత కూడా మళ్లీ మత్తు పదార్థాలకు బానిసై పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.నిపుణులైన వైద్యుల సహాయంతో మత్తు బారిన పడిన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశం ఉందని, డ్రగ్స్ రహిత మంచిర్యాల నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డిసిపి భాస్కర్ పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 ( భారత శక్తి ):మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల ,నస్పూర్, హాజీపూర్, లక్షెట్టిపేట్, దండేపల్లి మండలాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు (40,71,400 )/- రూపాయల చెక్కులను శుక్రవారం రోజున ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులు పరిశుభ్రత పాటించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే 22 (భారత శక్తి) సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాలకు విచ్చేసే భక్తులు వినియోగించిన వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్స్‌లో వేయాలని ఆయన సూచించారు.పుష్కర ఘాట్లు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశుభ్రతను కాపాడడంలో భక్తులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పుష్కరాలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 22 ( భారత శక్తి ):రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మీ రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని
తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

## జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహణ



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 22: కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్‌లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు.


**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా తీసుకొని పారదర్శక పరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

**ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా చేరే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు.**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కేవలం సమీక్ష సమావేశాలకు పరిమితం కాకుండా గ్రామాలు, పట్టణాల్లో కనిపించే మార్పుగా మారాలని అన్నారు. ప్రతి శాఖకు ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించిందని, వాటి అమలులో వేగం పెంచాలని సూచించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, తాగునీరు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు.
ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని, సమయపాలనతో పనులు పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని తెలిపారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ పథకాలను అందరికీ చేరవేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దళితోద్యమ ప్రముఖ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 22: సామాజిక సంస్కర్త, దళితోద్యమ ప్రముఖ నాయకుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవాలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని అన్నారు. విద్య, సామాజిక సమానత్వం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు విద్యే ప్రధాన ఆయుధమని భావించి, వారికి చైతన్యం కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు.భాగ్యరెడ్డి వర్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమానత్వ భావనతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీఆర్డీఓ గా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 22: నూతన డీఆర్డీఓ గా దామోదర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్

జనగామ(భారత శక్తి)మే22: టీపీసీసీ ఆదేశాల మేరకు, ఈ రోజు భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జనగామ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం విజయ ఫంక్షన్ హాల్‌లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించబడింది. తదనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగ కార్యక్రమం నిర్వహించబడింది. అభి గౌడ్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి, ఆధునికీకరణ కోసం విశేష కృషి చేసిన గొప్ప నాయకుడు. యువతకు అవకాశాలు కల్పించడం, సాంకేతిక రంగాన్ని ప్రోత్సహించడం, సమాచార విప్లవానికి బాటలు వేయడం, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి ఎన్నో సంస్కరణలతో భారత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు భారత దేశాన్ని చీకటి నుంచి వెలుగు వైపు నడిపించారు కానీ ప్రస్తుత బీజేపీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత దేశాన్ని వెలుగు వైపు నుంచి చీకట్లోకి నడిపిస్తున్నారు.రాజీవ్ గాంధీ దూరదృష్టి కారణంగానే నేడు భారత్ సాంకేతిక రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకులను గుర్తు చేసుకుంటూ, ప్రజల సంక్షేమం, సమానత్వం, పురోగతి లక్ష్యాల కోసం పనిచేయాల్సిన అవసరం ఉంది.ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల నేపథ్యంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన, అభివృద్ధి దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు."ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ లో అలకలపర్వం..

**సొంత పార్టీ కౌన్సిలర్లే సమావేశానికి ససేమిరా...**

**వసుళ్ల వాటాల్లో అంతరాల ?..**

**ప్రత్యేక కుంపటికి ప్రయత్నమా ?**

ఆర్మూర్, భారత శక్తి న్యూస్ (మే 22)ఆర్మూర్ మున్సిపల్ సమావేశం చైర్మన్ గోనెలహరి అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు జరగవలసిన సమావేశం గంట ఆలస్యం జరిగింది.సొంత కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్న చోటికి సమావేశానికి రావాలని కోరారు. అంతర్గత విషయాలు ఉంటే మీటింగ్ అనంతరం చర్చించుకుందాం అని, చైర్ పర్సన్ బుజగింపులు జరిపి సజావుగా జరిగేందుకు ప్రయత్నం చేశారు. చైర్మన్ ,ముగ్గురు కౌన్సిలర్ల వ్యవహార శైలిపై 11 మంది కౌన్సిలర్లు ఫైర్ అవుతున్నారు. ముందుగా సర్వ సభ్య సమావేశానికి రావాల్సిందిగా సర్ది చెప్పారు. ఎట్టకేలకు సొంత పార్టీ కౌన్సిలర్లు గంట ఆలస్యంగా సమావేశంలో పాల్గొన్నారు. అలిగిన కౌన్సిలర్లకు ఆఫరెంటో వేచి చూడాలి.

## ఎస్సీ సబ్సిడీ రుణాలు త్వరగా మంజూరు చేయాలి

### -గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులను కలిసిన కాల్వ రఘు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 22(భారత శక్తి). హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో శుక్రవారం ఎస్సీ సబ్సిడీ రుణాలు త్వరగా మంజూరు చేయాలి

**గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర నాయకులను కలిసిన కాల్వ రఘు**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు, కవంపల్లి సత్యనారాయణ ను, అలాగే వైస్ చైర్మన్ సమత సుదర్శన్ ను కాంగ్రెస్ నర్సాపూర్ జి నాయకుడు కాల్వ రఘు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన మంజూరు చేయాలని నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కాల్వ రఘు అభిప్రాయపడ్డారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ యువతకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు, కవంపల్లి సత్యనారాయణ ను, అలాగే వైస్ చైర్మన్ సమత సుదర్శన్ ను కాంగ్రెస్ నర్సాపూర్ జి నాయకుడు కాల్వ రఘు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన మంజూరు చేయాలని నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్‌ను గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కాల్వ రఘు అభిప్రాయపడ్డారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ యువతకు రాజకీయంగా మరింత అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని నాయకులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ: జిల్లా కలెక్టర్5 భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 22(భారత శక్తి) శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో మండుతున్న ఎండలు ..సూర్యుడు @ 45°




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మే 22 ( భారత శక్తి ) :** జిల్లా వ్యాప్తంగా భానుడి ప్రతాపానికి సకల వర్గాలు విలవిల్లాడుతున్నారు, మంచిర్యాల పట్టణ కేంద్రంలో ఉదయం 9 కాకముందే మండుతున్న ఎండతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.రెండు మూడు రోజులుగా జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా కొనసాగడంతో శుక్రవారం రోజున గరిష్ట ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ దాటింది.11 గంటల లోపే పనులు పూర్తి చేసుకుని ఇంటి బాట పడుతున్నారు.ఎండ తీవ్రత ,ఉక్కపోత, వడగాలులతో అల్లాడిపోతున్నారు.రహదారులు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి ఫ్యాన్లు కూలర్లు ఏసీలు గిర్రునా తిరుగుతున్న తట్టుకోలేని వేడి మనిషిని ఆగం చేస్తుంది. మంచిర్యాల జిల్లా రెడ్ అలర్ట్ లో ఉండడం తో నిపుణుల సూచనలు మేరకు మధ్యాహ్నం 11 నుంచి 3.30 వేడి గాలులు వీచే అవకాశాలున్నాయన్నారు.తప్పనిసరి బయటికి వెళ్లాల్సి వస్తే కర్చీపు ధరించాలని,కళ్ళజోళ్ళు పెట్టుకోవాలని,తరచూ నీళ్ళు తాగాలని సూచనలు చేశారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### - పిడిఎస్యూ రాష్ట్ర కార్యదర్శి సురేష్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మే 22: పిడిఎస్యూ రాష్ట్రకమిటి పిలుపులో భాగంగా ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థల్లో ప్రభుత్వాలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో రోజురోజుకూ పెరుగుతున్న అధిక ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే కఠినమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, దానిని ధనికులకు మాత్రమే పరిమితం చేసే విధానాలను ప్రభుత్వం అరికట్టాలని కోరారు.ఫీజుల నియంత్రణ చట్టం ద్వారా జిల్లా స్థాయిలో ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని పారదర్శకంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యల పరిష్కారానికి పిడిఎస్యూ విద్యార్థి సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో తల్లితండ్రులు, విద్యార్థులు, యువతీ యువకులు, మేధావులు, ముందుకు రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా నాయకులు రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో లాడ్జీల తనిఖీలు నిర్వహించిన పోలీసులు

జగిత్యాల, మే 22( భారత శక్తి ప్రతినిధి ): జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై జి. మహేష్ సిబ్బందితో కలిసి ధర్మపురి పట్టణంలోని లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లు, రెంట్ రూమ్‌లలో తనిఖీలు నిర్వహించారు.సరైన గుర్తింపు పత్రాలు లేకుండా గదులు అద్దెకు ఇవ్వొద్దని, ప్రతి లాడ్జీలో సీసీటీవీలు ఏర్పాటు చేసి సందర్శకుల వివరాలు నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. మహేష్ హెచ్చరించారు.

# ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**- జిల్లా అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలి**

**- రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ల మంజూరు :మంత్రి సీతక్క**


ములుగు జిల్లా ప్రతినిధి,మే22 (భారత శక్తి):ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, సంక్షేమ పథకాలకు అర్హుల జాబితా వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. జూన్ రెండవ తేదీ నుండి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ల మంజూరు చేస్తామని, ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయబోతున్నమని అన్నారు. శుక్రవారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి 6 నుండి జూన్ 12 జరగనున్న పలు కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. మే 18 నుండి 23 వరకు జరుగుతున్న యువత క్రీడల వారోత్సవాలు భాగంగా యువతను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నరకం వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తామని, దివ్యాంగ ఇంటర్ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పంట వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామన్నారు.అధికారులు ప్రజలతో సన్నిహితంగా మెదులుతూ పారదర్శకతతో పథకాలను అమలు చేయాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రామచంద్రపూర్ గ్రామ శివారులోని 10 వేల ఎకరాల పై చిలుకు భూములకు రీ సర్వే నిర్వహిస్తున్నామని, ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించడం ఆలయ అభివృద్ధి కోసం 22 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ములుగు నియోజకవర్గానికి అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని, జిల్లాలో నూతనంగా 38వేల పైచిలుకు పెన్షన్లను జూన్ రెండవ తేదీన అందించనున్నట్లు తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు లేవని ధాన్యం తరలించడానికి లారీలు సరిపడా అందుబాటులో ఉన్నాయని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు గ్రామాల సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి కట్టుబడి కృషి చేయాలని, ప్రజల సమస్యలను, కష్టాలను, కన్నీళ్లను తుడవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పూర్తయిన కార్యక్రమాలు, నిర్వహించిన కార్యక్రమాల వారీగా జరిగిన అభివృద్ధి, వివిధ పథకాల లబ్ధిదారుల సంఖ్యను తెలియజేస్తున్నామని, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రతి అర్హుడికి చేరవేయడమే లక్ష్యంగా ముందు సాగుతున్నామని వివరించారు. గ్రామసభలలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాలలో స్వీకరించి వినతులను సత్వరమే పరిష్కరిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాద్ కేకన్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ రవీందర్ రెడ్డి,ఆర్డీవో వెంకటేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి.

**- 7540 స్వయం సహాయ బృందాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ**

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22( భారత శక్తి ):తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన మెరుగైన పాలనను ప్రజా అభిప్రాయానికి ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సామాజిక న్యాయ ఆర్థిక సాధికారిక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశం ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్. హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ.. ఆలపించి, ముఖ్యమంత్రి గారి సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సభా ప్రాంగణం లో రెండు పడకల గదుల నిర్మాణం, ఆయిల్ పామ్, వ్యవసాయ, పరిశ్రమలు వైద్య ఆరోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాల, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం పై చర్చ ప్రస్తుతం అలాగే నూతన పథకాలు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విధానంపై సమావేశం కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తులు డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు.రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఐదవ స్థానంలో జిల్లా ఉందని, ఇంటర్మీడియట్ , వృత్తివిద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతామని అన్నారు. స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు జిల్లా ప్రణాళిక ప్రకారం సర్వే కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఇవ్వాలని కోరారు, ఎస్ఐఆర్ మ్యాపింగ్లో వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు, పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని, ఇతర వాణిజ్య పంటలు పామ్ ఆయిల్, తప్పు దినుసులు, సేంద్రీయ వ్యవసాయం, ఎరువులు, సెరికల్చర్, హార్టికల్చర్, పంటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు సాగాలన్నారు.యూరియా అధిక వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి రైతులకు నష్టం కలుగుతుందని, నానో యూరియా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని స్పెషల్ టీంలలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బానిసలు కాకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల అమ్మకం నిలువలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా స్పెషల్ టీం నిరంతరం నిఘా పెట్టడం జరిగిందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని, తద్వారా కుటుంబ పోషణ బాధ్యతలు చూసుకోవడం జరుగుతుందని అన్నారు అందుకే ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జిల్లాలో సుమారు 6వేల మంది నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఉపాధి కల్పన అధికారి దగ్గర నమోదు చేసుకున్నట్లు తెలిపారు. పదవ తరగతి పూర్తి అయిన వెంటనే వృత్తి విద్యా శిక్షణ తరగతులలో చేరి ఉపాధి పొందాలని తెలిపారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలోని 562 కోట్ల 11 లక్షలు 6వేల931 మంది, మెప్మా 97 కోట్లు 33 లక్షల 48వేలు 609 సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పథకం, కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాలకు, వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ, రేషన్ కార్డు, తదితర ఆరు గ్యారెంటీలకు పథకాల అమలుతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం ( ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు) , ఇందిరమ్మ కుటుంబాలకు జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు పొడిగింపు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, పంటల వైద్యయకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం అమలు చేస్తున్న పథకాలపై అర్హులైన లబ్ధిదారులకు అందించడానిక జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్




కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, ఏప్రిల్ 6 నుండి 11 వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళలు బాలికలు ఆరోగ్య విషయంలో అవగాహన కార్యక్రమాలు,ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ కార్యక్రమాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు మత్తు పదార్థాలను నివారణ, బాల్యవివాహాల నిర్మూలించుటకు అవగాహన కార్యక్రమాలు, మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమ వారోత్సవాలు మే 11 నుండి 16 వరకు విద్య వారోత్సవాలు, ఘనంగా నిర్వహించడం జరిగిందని, మే 18 నుండి 23 వరకు యువత క్రీడోత్సవం కొనసాగుతుందని, మే 25 నుండి 30 వరకు మహిళలందరికీ స్వయం సహాయక బృందాల సభ్యులకు పొదుపు చర్యలు తదితర అంశాలపై అవగాహన, జూన్ 1 నుండి 12 వరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో తీసుకోవలసిన చర్యలు నర్సరీలు పెంచడం, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణ విజయవంతనికి ఇప్పటికే జిల్లా అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగించి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా అన్ని పారామీటర్లలో ముందంజలో ఉందని మరింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

**ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు: కలెక్టర్‌కు వినతిపత్రం**

**భూమి కేటాయిస్తే రాజీనామాలకు సిద్ధం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక**


కొంగరకలాన్, మే 22: భారత శక్తి, ప్రజల సంక్షేమాన్ని, ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. కొంగరకలాన్‌లో నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించవద్దని కోరుతూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

**- ప్రజాప్రతినిధుల తీవ్ర నిరసన**

ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలోనే స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు ఉండాలని స్పష్టం చేశారు.

**- రాజీనామాలకు వెనకాడం**

ఈ డిమాండ్‌కు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన కలెక్టర్‌తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే ప్రజాప్రతినిధులంతా రాజీనామాలు చేయడానికి



కూడా సిద్ధమని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

# ధాన్యం కేంద్రాల వద్ద రైతుల గోస..

# ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి.

**- తరుగు పేరుతో దోపిడీ.. సన్నాలకు బోనస్ ఎక్కడ?**

**- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ (I=నా) నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డి డిమాండ్.**



రంగారెడ్డి జిల్లా మే 22 భారతశక్తి: రాష్ట్ర ప్రభుత్వం తాము రైతు పక్షపాతినని గొప్పలు చెప్పుకుంటున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం అన్నదాతల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు. పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నా, సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యంలో సగం కూడా ఇప్పటివరకు సేకరించలేదని మండిపడ్డారు.

### తేమ సాకు.. క్వింటాలుకు 8 కిలోల తరుగు!

ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల పేరుతో అధికారులు, మిల్లుల యజమానులు కుమ్మక్కై రైతులను నిలువునా దోచుకుంటున్నారని పాండురంగా రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి తెచ్చినా, ఇంకా 'తేమ శాతం ఎక్కువ ఉంది' అనే సాకుతో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోలేక, అలాగని ఇంటికి తీసుకెళ్లలేక రైతులు కేంద్రాల వద్దే కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### - నీడ లేదు.. నీళ్లు లేవు.. వర్షం వస్తే అంతే సంగతులు!

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు, కూలీలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆయన విమర్శించారు. కనీసం తాగడానికి నీరు, ఎండకు తలదాచుకోవడానికి నీడ కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాల భయంతో ధాన్యం తడవకుండా ఉండేందుకు కనీసం పరదాలు (టార్పాలిన్లు) కూడా అందుబాటులో ఉంచలేదని మండిపడ్డారు.

### - అప్పుల పాలవుతున్న అన్నదాత

ఒకవేళ ఎలాగోలా ధాన్యం విక్రయించినా, రైతు ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయో తెలియని అయోమయ స్థితి నెలకొందని పాండురంగా రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగదు జమ కావడంలో జరుగుతున్న ఆలస్యం వల్ల, తదుపరి సాగుకు పెట్టుబడి కోసం రైతులు మళ్లీ ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం వరి ధాన్యం అదనపు ప్రోత్సాహకం (బోనస్) క్వింటాలుకు రూ. 500 చొప్పున రైతుల బ్యాంకు ఖాతాల్లో త్వరగా జమ చేయాలని డిమాండ్ చేశారు.

### - యుద్ధప్రాతిపదికన కొనకపోతే ఆందోళనలు తప్పవు

ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి, తక్షణమే అవసరమైనన్ని సంచి (గన్నీ) బ్యాగులను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో రైతులను వేధించే మిల్లుల యజమానులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నదాతల కష్టాలను గుర్తించి ధాన్యం కొనుగోళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని పాండురంగా రెడ్డి హెచ్చరించారు.

# చేయూత పెన్షన్ దారులు ఆధార్ కార్డు అందజేయండి

**- జిహెచ్ఎంసి హయత్నగర్ సర్కిల్ 14 అధికారుల విన్నపం**




ఎల్బీనగర్, మే 22 (భారత శక్తి): చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు తెలియజేయునది ఏమనగా, "లైవ్లీనెస్ అతేంటికేషన్ " కార్యక్రమం నిర్వహించబడుచున్నది. అందువల్ల ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారు తమ ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత బిల్ కలెక్టర్ మరియు టాక్స్ ఇన్స్పెక్టర్ లను సంప్రదించి ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయవలసిందిగా కోరడమైనది.క్రింది వార్డుల లబ్ధిదారులు సంబంధిత కేంద్రాలలో హాజరై "లైవ్ అతేంటికేషన్ " చేయించుకోవలెను.

### నిర్దేశించిన వార్డ్ కేంద్రాలు

- హయత్ నగర్ – హయత్ నగర్ వార్డ్ ఆఫీస్ – శివ రాజ్ 9154909255
- హైకోర్టు కాలనీ, సాహెబ్ నగర్, కమలా నగర్ కమ్యూనిటీ హాల్ మహేష్ 7995007377
- బీ.ఎన్. రెడ్డి నగర్, వనస్థలిపురం
- రెడ్ ట్యాంక్ వార్డ్ ఆఫీస్, అర్చన, 8309267491
- చింతలకుంట, వార్డ్ ఆఫీస్ ఎఫ్సీఐ కాలనీ, వనస్థలిపురం, శిరీష,6303257254

సంబంధిత బిల్ కలెక్టర్లు మరియు ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు 28.మే.2026 వరకు ప్రతి రోజు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. కావున సంబంధిత వార్డుల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ "లైవ్ అతేంటికేషన్ " ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

**తుగ్గలి:(భారత శక్తి)** వైసీపీ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పత్తికొండ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రెవెన్యూ ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఎండి హుస్సేన్‌లు విజయవాడలో గురువారం రోజున రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకర్తలపై నాయకులతో ఆయన విస్తృతంగా చర్చించారు.పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను బలోపేతం చేయాలని జగన్మోహన్ రెడ్డి నాయకులకు సూచించినట్లు నాయకులు తెలియజేశారు.

# గుంటూరు టూ ఉపరాష్ట్రపతి భవన్

**న్యూఢిల్లీ, (భారత శక్తి)** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల చూపిన చొరవ ఇప్పుడు ప్రశంసలందుకుంటోంది. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆమె ఏకంగా వారిని విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లి, దేశ ఉపరాష్ట్రపతితో సమావేశపరిచారు. పదో తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు సాధారణంగా నగదు బహుమతులు ఇవ్వడం చూస్తుంటాం. కానీ, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాత్రం వినూత్నంగా ఆలోచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని, కటిక పేదరికంలోనూ పట్టుదలతో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లారు. తమ జీవితంలో కనీసం విమానం ఎక్కుతామని కూడా ఊహించని ఆ నిరుపేద విద్యార్థులకు ఇదొక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది. దేశ రాజధానిలో విమానం దిగిన విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి అన్ని ప్రాంతాలను చూపిస్తూ ప్రోత్సహించారు.ఈ పర్యటనలో అత్యంత కీలక ఘట్టం దేశ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ తో విద్యార్థుల సమావేశం. ఉపరాష్ట్రపతి భవన్‌లో విద్యార్థులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. వారి కష్టపడే తత్వాన్ని, పట్టుదలను ఆయన అభినందించారు. ఒక సామాన్య రైతు బిడ్డగా తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని, మీరు కూడా కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వారికి దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానమిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఈ అద్భుతమైన ప్రయాణంపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందిస్తూ భావోద్వేగపూరితమైన ట్వీట్ చేశారు. మీరు ఎక్కడి నుంచి వచ్చారనేది కాదు.. ఎంత ఎత్తుకు ఎదగాలనుకుంటున్నారనేదే ముఖ్యం అంటూ విద్యార్థులను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఈ ప్రయాణం ఒక గొప్ప ప్రేరణను ఇస్తోందని, వారి కలలు నిజం చేయడంలో తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేస్తే విజయమే మీ కలలను నిజం చేస్తుందని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాజకీయాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి గల్లా మాధవి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నారా లోకేష్ కూడా అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వారికి దేశ అత్యున్నత కార్యాలయాలను చూపించడం ద్వారా వారి ఆలోచనా దృక్పథం మారుతుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గుంటూరు విద్యార్థుల ఈ ఢిల్లీ పర్యటన.. ప్రతిభ ఉంటే పేదరికం అడ్డుకాదని మరోసారి నిరూపించింది. ఎమ్మెల్యే , ఎంపీల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, ఇతర నియోజకవర్గాల ప్రజాప్రతినిధులకు కూడా ఒక మార్గదర్శకంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో ఉన్న చులకన భావాన్ని పోగొట్టి, అక్కడ చదివే పిల్లల్లో కూడా తిరుగులేని మేధస్సు ఉంటుందని ఈ విద్యార్థులు చాటిచెప్పారు.

# అభినయ్ దర్శన్ వ్యవహారం వెనుక పెద్ద రాజకీయ కుట్ర కోణం

**విజయవాడ,(భారత శక్తి)** క్రైస్తవ మత ప్రచారకుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. అభినయ్ దర్శన్ వ్యవహారం వెనుక పెద్ద రాజకీయ కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ, దీనిపై పోలీసులు ఇప్పటికే లోతైన విచారణ జరుపుతున్నారని ఆమె వెల్లడించారు.రాజకీయ కుట్ర కోణం లేకపోతే కడప జిల్లాకు చెందిన అభినయ్ దర్శన్... అంతదూరంలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను నమ్మించి ఆయన పాస్టర్ అవతారం ఎత్తారని ఆమె ఆరోపించారు. అక్కడ ఆయనపై ఎలాంటి దాడి జరగకపోయినా, జరిగినట్లుగా చిత్రీకరించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ డ్రామా వెనుక ఎవరెవరు ఉన్నారనేది పోలీసుల దర్యాప్తులో త్వరలోనే పూర్తిగా బయటపడుతుందని ఆమె స్పష్టం చేశారు.అభినయ్ దర్శన్‌పై గతంలోనే పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని, సమాజంలో వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన నిరంతరం ప్రయత్నిస్తున్నారని హోం మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వాన్ని ఎలాగైనా అప్రదిష్ఠ పాలుచేయాలనే దురుద్దేశంతోనే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారా అనే యాంగిల్‌లో కూడా విచారణ సాగుతోందన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి నాటకాలు, కుట్రలు అస్సలు చెల్లవని, ఇలాంటి ఆలోచనలు ఇంకెవరికైనా ఉంటే తక్షణమే మానుకోవాలని ఆమె హితవు పలికారు. చట్టాన్ని అతిక్రమించి సమాజంలో అలజడులు సృష్టించాలని చూస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు అభినయ్ దర్శన్‌ను త్వరలోనే పోలీస్ కస్టడీలోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారిస్తామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

# జనాభా గణనను వేగవంతంగా పూర్తి చేయాలి

**- సెన్సెస్ డైరెక్టర్ నివాస్ - నంద్యాల జిల్లాలో 83.26 శాతం జనాభా గణన పూర్తి :**

**- కలెక్టర్ రాజకుమారి - వలస కార్మికులు, హాస్టల్ విద్యార్థుల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి**




**నంద్యాల,(భారత శక్తి)**జిల్లాలో జనాభా గణన ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సెన్సెస్ డైరెక్టర్ నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి జనాభా గణన పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డీఆర్ఓ రామునాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభా సుమారు 21.36 లక్షలుగా నమోదవుతుండగా, ఇప్పటివరకు 83.26 శాతం గణన ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల అంచనాల ప్రకారం జిల్లా జనాభా సుమారు 19.13 లక్షలుగా ఉండగా, గ్రామ/వార్డు సచివాలయాల సి ఎస్ డబ్ల్యూ ఎస్ డేటా ప్రకారం అది 20 లక్షల వరకు ఉండే అవకాశముందని వివరించారు.పాణ్యం మండలంలో జనాభా గణనలో వ్యత్యాసాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక మెడికల్ కళాశాలతో పాటు పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అక్కడ నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా, నంద్యాల పట్టణం బ్యాంకింగ్ కోచింగ్ ఇన్స్టిట్యూట్లకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది విద్యార్థులు, అభ్యర్థులు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. దీంతో కొంత సమాచారం ఇంకా నమోదు దశలో ఉన్నట్లు వెల్లడించారు.వలస కార్మికులు, చిన్నారులు, లేబర్ కాలనీలు, నిర్మాణ ప్రాంగణాల్లో నివసిస్తున్న కుటుంబాలు సి ఎస్ డబ్ల్యూ ఎస్ పరిధిలోకి రాకపోయే అవకాశమున్నందున, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సెన్సెస్ డైరెక్టర్ సూచించారు. గుంటూరు?అమరావతి ప్రాంతాల్లో అమలు చేసిన విధానాలను ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే, లాక్ చేసి ఉన్న ఇళ్లను తిరిగి సందర్శించి వివరాలను సేకరించడంతో పాటు, ఎవరూ మిగిలిపోకుండా జనాభా గణన ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## బంజారాహిల్స్‌లో కంట్రీ చికెన్

# ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

**(భారత శక్తి) బంజారాహిల్స్** రోడ్ నం.11లో కంట్రి చికెన్ తమ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌ను శుక్రవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషరీస్ సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నకారు రైతులను ప్రోత్సహిస్తూ దేశీ కోళ్ళ పెంపకంతో పాటు వారికి ఆర్థికంగా అండగా ఉండేందుకు ఏర్పాటు చేసిన ఇలాంటి స్టోర్లు ఎంతో అవసరమని మరో వైపు నగరవాసులకు కూడా నాణ్యమైన ఉత్పత్తులు అందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రీ చికెన్ వ్యవస్థాపకులు, సీఈవో సాయికేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తహసిల్దార్ మృతి



**బ్రహ్మం గారి మఠం (భారత శక్తి)** బ్రహ్మంగారిమఠం లో తహసీల్దారుగా పనిచేసి ప్రస్తుతం ఎస్.ఏ.కాసినాయన మండలంలో తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న మునగాల లక్ష్మీనారాయణ గారు ఈరోజు సాయంత్రం అనారోగ్య కారణాలతో తిరుపతి రష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శివైక్యం పొందినట్లు సమాచారం.ఆయన ఆత్మ కు శాంతి చేకూర్చాలని హాలో గురు నాయకులు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారిమఠంలోని తన నివాసం వద్దకు గురువారం రాత్రి ఆయన మృతదేహాన్ని తిరుపతి నుండి తీసుకొచ్చి శుక్రవారం సాయంత్రం దహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన భార్య కుమారుడు కుమార్తెతో పాటు పలువురు బంధువులు ఉద్యోగులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు 72. 20 లక్షల చెక్కులు పంపిణీ



**కడప (భారత శక్తి)**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 84 మంది లబ్ధిదారులకు రూ.71,20,390/- విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మైనింగ్‌తో రాష్ట్రానికి ఆదాయం, యువతకు ఉద్యోగాలు



**తుగ్గలి:(భారత శక్తి)** మైనింగ్ ప్రక్రియ ద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటుగా యువతకు ఉద్యోగాలు లభిస్తాయని ఘనవి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలియజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండలం జొన్నగిరి పగిడిరాయి గ్రామాల సమీపంలో ఉన్న జియో మైసూర్ సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తున్న గోల్డ్ మైన్స్‌ను రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు కలిసి సందర్శించారు.గోల్డ్ మైనింగ్ కార్యకలాపాలు,ఆధునిక సాంకేతిక పద్ధతులు,ఖనిజ శుద్ధి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ జొన్నగిరి గోల్డ్ మైన్స్‌లో అత్యాధునిక యంత్రాంగం,నూతన సాంకేతిక పద్ధతులు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం గనుల్లో సుమారు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరుగుతున్నాయని,భవిష్యత్తులో రెండు కిలోమీటర్ల లోతు వరకు వెళ్లే అవకాశముందని తెలిపారు.లోతుకు వెళ్లే కొద్దీ బంగారం నిల్వలు మరింత పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు సగటున ఒక కిలో బంగారం ఉత్పత్తి అవుతుండగా, నెలకు సుమారు 30 కిలోల వరకు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. జొన్నగిరి పరిసర ప్రాంతాల్లో సుమారు 13 వేల టన్నుల వరకు ఖనిజ నిల్వలు ఉన్నాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రెండు లక్షల టన్నుల ఖనిజాన్ని ప్రాసెసింగ్ చేసినట్లు వివరించారు.ఈ గోల్డ్ మైన్ దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తోందన్నారు.రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఇంకా విస్తృత అవకాశాలు ఉన్నాయని,అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైనింగ్‌కు అనుకూల ప్రాంతాలను గుర్తించామని చెప్పారు.త్వరలోనే అక్కడి ప్రక్రియలను పూర్తి చేసి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ కాలంలో మైనింగ్ రంగం నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఖనిజ సంపదను రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.రాష్ట్ర తీరప్రాంతాల్లో లభించే రేర్ ఎర్త్ మినరల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని,చైనాకు పోటీగా నిలిచే స్థాయిలో మన దేశంలో ఖనిజ వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధికి అవసరమైన బ్లాకులను గుర్తించి టెండర్ ప్రక్రియలు పూర్తి చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా క్వార్ట్జ్ ఖనిజానికి విలువ ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి, సోలార్ ప్యానెల్స్ వంటి ఉత్పత్తులను రాష్ట్రంలోనే తయారు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.దీని ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని చెప్పారు.అలాగే రాష్ట్రంలో లభించే గ్రానైట్‌కు అంతర్జాతీయ మార్కెట్లో భారీ డిమాండ్ ఉందని,వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అలంకార వస్తువుల తయారీకి ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ మైన్స్‌ను ముఖ్యమంత్రి త్వరలో సందర్శించే అవకాశముందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించి మైనింగ్ రంగంలో గత ఏడాదితో పోలిస్తే 30 శాతం వృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. భవిష్యత్తులో మైనింగ్ రంగం ద్వారా రాష్ట్రానికి మరింత ఆదాయం,ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, గ్రంథాలయం సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగని,పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య,జియో మైసూర్ ప్రాజెక్టు డైరెక్టర్ గణేషన్,జియో మైసూర్ సంస్థ జిఎం బాలాజీ,జియో మైసూర్ సంస్థ పిఆర్ఓ రాజేష్,సంస్థ ప్రతినిధులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో జీప్‌లతో ఢీకొట్టుకొన్న యువకులు

**- పరుగులు తీసిన జనం**

**- యువతి వ్యవహారంలో మనస్పర్థలే కారణం**



**(భారత శక్తి)** ఎదురెదురుగా దూసుకొస్తూ...వారిద్దరూ చిన్ననాటి నుంచి ప్రాణ స్నేహితులు. ఓ యువతి వ్యవహారంలో మనస్పర్థలు తలెత్తాయి. ఇది కాస్త ముదిరి.. నడిరోడ్డుపై వాహనాలతో ఢీకొట్టుకునే వరకు వెళ్లింది. అవి ధ్వంసమైనా.. పగ, కసి చల్లారక.. దిగి కలియబడ్డారు. ఈ ఘటన చూసి.. రోడ్డుపై వెళ్తున్న వారు భయంతో పరుగులు పెట్టారు. ఫ్యాక్షన్ సినిమాలోని పతాక సన్నివేశాలకు ఏమాత్రం తీసిపోని ఈ ఘటన విజయవాడలో హైటెన్షన్ రోడ్డులో గురువారం రాత్రి జరిగింది..సవాళ్లు విసురుకుని.. తాడిగడపకు చెందిన లింగమనేని రోహిత్ ఇంజినీరింగ్ విద్యార్థి.విజయవాడలోని భారతీనగర్‌కు చెందిన బోల్లా ఓమ్.. తన తండ్రితో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చూసుకుంటున్నాడు. ఇతను వైకాపా నేత జోగి రమేష్‌కు బంధువుగా చెప్పుకొనేవాడు. జగన్ పుట్టిన రోజును కూడా తాడేపల్లిలో తాను చదివే ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఘనంగా చేశాడు. వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించాడు. ఓమ్, రోహిత్ ఇద్దరూ చిన్ననాటి నుంచి స్నేహితులు. ఓ యువతి వ్యవహారంలో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రోహిత్‌కు ఓమ్ ఫోన్ చేశాడు. ఎక్కడ ఉన్నావని ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. తాను పటమట ఆర్ఆర్ గార్డెన్‌లోని హైటెన్షన్ రోడ్డులో ఉన్నానని చెప్పాడు. ఇద్దరు ఒకరికొకరు సవాళ్లు విసురుకున్నారు. ఒకదానికొకటి ఢీకొట్టుకుంటూ..ఓమ్.. తన థార్ జీప్‌పై రోహిత్ ఉన్న ప్రాంతానికి గురువారం రాత్రి వెళ్లాడు. రోహిత్ జీప్‌ను ఢీకొట్టాడు. ఆగ్రహంతో ఇద్దరూ పరస్పరం రోడ్డుపైనే పలుసార్లు ఒకరి వాహనాన్ని మరొకరు బలంగా ఢీకొట్టుకున్నారు. ఇలా ఢీకొట్టుకుంటూ సుమారు 100 మీటర్లు రోడ్డుపై ఈడ్చుకుంటూ హడావుడి చేశారు. యాక్షన్ సీన్లను తలపించేలా ఢీకొట్టుకున్నారు. ఆ సమయంలో రోడ్డుపై వాకింగ్ చేస్తున్న వారు, అటుగా వెళ్తున్న ప్రజలు.. భీతావహ దృశ్యాలను చూసి భయాందోళనలతో పరుగులు తీశారు. అప్పటికీ ఇద్దరూ వెనక్కి తగ్గలేదు. జీప్‌లు దిగి రాడ్లతో మళ్లీ కారు అద్దాలను పగలకొట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సమీపంలోని పటమట పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు వచ్చే సరికి జీప్‌ను వదిలేసి రోహిత్ పరారయ్యాడు. ఓమ్‌ను స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్‌కిషోర్ తెలిపారు. గొడవ జరిగినప్పుడు ఒకరి వాహనంలో ఓ యువతి, మరో వాహనంలో కొందరు యువకులు ఉన్నట్లు తెలిసింది.

# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల (భారత శక్తి)** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ? రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పోలవరంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, శశిభూషణ్ కుమార్ పర్యటన

**(భారత శక్తి)** ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ పోలవరం ప్రాజెక్టులో శుక్రవారం పర్యటించారు. గురువారం రాత్రి పోలవరం ప్రాజెక్ట్ అతిథి గృహంలో బస చేసిన ఆయన ఉదయాన్నే పర్యటన ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వే, ఎగువ, దిగువ కాఫర్ డ్యాములు, డయాఫ్రమ్ వాల్, ఫిష్ లాడెర్ మొదలైన వాటిని ఆయన పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్ జల విద్యుత్ కేంద్రం పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్, జల విద్యుత్ కేంద్రం పనుల పురోగతి తదితర అంశాలపై శశిభూషణ్ కుమార్ సమీక్షించనున్నారు. కొద్ది రోజుల క్రితం శశిభూషణ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

శశిభూషణ్ వెంట పర్యటనలో పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సి ఈ ఓ సంజీవ్ వోహ్రా, చీఫ్ ఇంజనీర్ కే రమేష్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, చీఫ్ ఇంజనీర్ కే నరసింహమూర్తి, ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, నిర్మాణ సంస్థ జి ఎంలు ఏ గంగాధర్, ప్రసేన్జిత్ మజుందార్, డీజీఎం మురళి పమ్మి తదితరులు ఉన్నారు.

## వైకాపా సానుభూతిపరులని

# ఉపాధీ పనులివ్వడంలేదు

**పిఠాపురం(భారత శక్తి)** పిఠాపురంలో ఉపాధి హామీ పనుల కల్పనలో దారుణం జరిగింది. వైసీపీ సానుభూతిపరులు అనే కారణంగా ఉపాధి కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ వీరబాబు ఇవ్వలేదని పలువురు కూలీలు ఆరోపించారు. జనసేన నేతల ఒత్తిళ్ల వల్లే పని ఇవ్వలేకపోతున్నాని అయన కూలీలకు వెల్లడించారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో ఘటన జరిగింది. పేదల పొట్టకూటిపై రాజకీయాలు ఏంటంటూ ఉపాధి కూలీల ఆగ్రహం వ్యక్తం చేసారు. పని ప్రదేశం వద్దే ఆందోళనకూలీలు చేపట్టిట్ఆరు. తరువాత వైకాపా నేతలు లు ఉన్నతాధికారులతో మాట్లాడి పని కల్పించారు.

# హోం మంత్రి అనిత ఇలాకాలో దారుణం

**అనకాపల్లి (భారత శక్తి)** హోం మంత్రి అనిత ఇలాకాలో దళిత మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక (11)ను కాళ్ళు, చేతులు కట్టేసి అత్యాచారం చేసారు. నిందితులు చిన్నబ్బాయి, జోగి రాజుపై పాయకరావుపేట పీఎస్లో పోక్సో కేసు నమోదు అయింది. 17వ తేదీన ఘటన జరిగింది. .. విషయం ఎవరికైనా చెబితే బాధితురాలిని చంపేస్తామని బెదిరింపులకు గురిచేసారు. బాధిత బాలిక తల్లి ఈనెల 20వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంమంత్రి నియోజకవర్గం కావడంతో కేసు వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి.

# కొండుర్గ్ పీఎస్‌ను తనిఖీ చేసిన సీపీ తరుణ్ జోషి



**హైదరాబాద్ (భారత శక్తి)** ఫ్యూచర్ సిటీ కమిషనర్ డా. తరుణ్ జోషి కొండుర్గ్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ జరిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీసారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశం ఇచ్చారు. చట్ట అమలులో కఠినంగా ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా విధులు నిర్వహించాలని సూచాంచారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎక్కువగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

## మచిలీపట్నంలో బయటపడ్డ

# కామర్స్ లెక్చలర్ కామ లీలలు

**- నిరుద్యోగ యువతికి ఉద్యోగం ఇప్పిస్తానని ఆశ చూసి లోబర్చుకునేందుకు ప్రయత్నం**

**- కామ లెక్చరర్ దురాగతాన్ని బట్ట బయలు చేసిన భార్య**

**మచిలీపట్నం (భారత శక్తి)** గతంలో మచిలీపట్నంలోని ఓ మహిళా కాలేజీలో లెక్చరర్ గా పనిచేసి ప్రస్తుతం అవనిగడ్డ లోని ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న జాషువా, ఉద్యోగ వేటలో ఉన్న యువతి నిస్సహాయతను అదునుగా చేసుకుని లోబరుచుకునే ప్రయత్నాలు చేసాడు. మచిలీపట్నం గొడుగు పేటలోని ఓ దేవాలయానికి సమీపంలో ఇంటిని అద్దెకి తీసుకుని ఉద్యోగం కావాలంటే తన కోరిక తీర్చాలంటే యువతిని లోబరుచుకునే ప్రయత్నం చేసాడు. విషయం తెలుసుకుని భార్య అద్దె ఇంట్లో ఉంటున్న భర్తను తుక్కు రేగేల కొట్టింది. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు రావడంతో అవనిగడ్డలోని ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తూ బందరు ప్రాంతంలో ఇంటిని అద్దెకి తీసుకొని అధ్యాపకుడు జాషువా నివాసం వుంటున్నాడు. మహిళలకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మాయమాటలతో మభ్యపెట్టి లోపర్చుకుంటూ వికృత చేష్టలను చేపడుతున్నాడని భార్య ఆరోపణ. కామర్స్ లెక్చరర్ గా పనిచేసే జాషువా తో తనకు 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని... వేరే మహిళలతో అక్రమ సంబంధాలను కొనసాగిస్తూ తనతో గొడవలు పడుతూ ఉండేవాడని ఆరోపించింది. మోసపూరిత వైఖరితో మహిళల జీవితాలతో ఆడుకుంటున్న తన భర్త పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# ఇంద్రకీలాద్రిపై భక్తుల కోలాహలం

**- సేవా పథంలో చైర్మన్ మరియు అధికారులు**

**విజయవాడ,(భారత శక్తి)** ఇంద్రకీలాద్రిపై వేసవి సెలవులు మరియు శుక్రవారం కావడంతో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఇన్-చార్జ్ ఈఓ శ్రీ రంగారావు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ముఖ్య అంశాలు:క్యూలైన్ల పర్యవేక్షణ: చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ మరియు ఈఓ శ్రీ రంగారావు గారు రోజంతా భక్తుల మధ్యే ఉండి, క్యూలైన్లను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుని, దర్శనం సాఫీగా సాగేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకున్నారు.అంతరాలయ దర్శనం నిలిపివేత: భక్తుల రద్దీ అసాధారణంగా పెరగడంతో, సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించే ఉద్దేశంతో ఉదయం 10 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. దీనివల్ల క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు అమ్మవారి దర్శనం వేగంగా లభించింది.వేసవి ఉపశమన చర్యలు: ఎండ వేడి నుండి భక్తులను రక్షించేందుకు క్యూలైన్లలో చల్లని మజ్జిగ, శుద్ధి చేసిన తాగునీటిని నిరంతరాయంగా పంపిణీ చేశారు. ఎక్కడా నీటి కొరత లేకుండా దేవస్థాన సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.అన్నప్రసాద వితరణ: భక్తుల సౌకర్యార్థం రోజంతా ఉచిత అన్నప్రసాద వితరణ మరియు పులిహోర ప్రసాదాల పంపిణీ కొనసాగింది. భక్తులు సంతృప్తి చెందేలా నాణ్యమైన భోజన సదుపాయం కల్పించారు.ట్రస్ట్ బోర్డ్ సభ్యుల సేవలు: ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) సభ్యులు కూడా సామాన్య భక్తుల సేవలో నిమగ్నమయ్యారు.

## దళిత వర్గాల ఉన్నతికి పాటుపడిన

# గొప్ప వ్యక్తి మాదరి భాగ్యరెడ్డి వర్మ

**నిర్మల్ (భారత శక్తి)** శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ 138 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, పలువురు అధికారులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు జీవితాంతం పాటుపడిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. దళిత బాలికల కోసం నాటి నిజాం కాలంలోనే 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. కుల వివక్షత నిర్మూలన, మూఢనమ్మకాలపై చైతన్యం, దేవదాసీ వ్యవస్థ నిర్మూలన, మద్యపాన నిషేధం, బాలిక విద్యా, అనేక విషయాల్లో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆది హిందూ సోషల్ లీగ్ సంస్థను ఏర్పరిచి జాతుల మధ్య అంతరాలు తొలగించారని తెలిపారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి యువత భాగ్యరెడ్డి వర్మను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో విశిష్ట మార్పులకు కృషిచేసిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గొప్ప వ్యక్తుల విశేషాలను నేటి తరాలకు అందించిన వారమఅవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 18 కిలో మీటర్లు సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల

**అమరావతి (భారత శక్తి)** రెండో వారం నో వెహికల్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడ పాలకొల్లు నుండి ట్రైన్ లో సాధారణ ప్రయాణికులతో కలసి విజయవాడ చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుండి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్ తొక్కారు. మంత్రి సుమారు 18 కిలోమీటర్లు సైకిల్ తొక్కారు. వరుసగా 2వ వారం కూడా నో వెహికల్ డే సందర్భం గా సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర మంత్రి నిమ్మల కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్ పై పార్టీ కార్యాలయానికి మంత్రి నిమ్మల, పల్లా శ్రీనివాస్ వచ్చారు.మంత్రి మాట్లాడుతూ జగన్ ఒక పిచ్చి తుగ్లక్. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదు...ప్రజలే భయపడుతున్నారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తాడు. హత్య రాజకీయాలు జగన్ కి అలవాటు. అమరావతి లో జరుగుతున్న పనులు చూసి జగన్ కి భయం మొదలుఅయింది. అందుకే అమరావతి పై జగన్ విషం కక్కుతున్నాడు. జగన్ మళ్ళీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతాడు. వచ్చే ఎన్నికల్లో జగన్ కి 11 సీట్లు కుడా రావని అన్నారు.

# అభిషేక సేవలో సామాన్య భక్తులకు అవకాశం

**తిరుమల (భారత శక్తి)** తిరుమలలో మరో రికార్డ్ బ్రేక్ సృష్టించారు టిటిడి అదనపు ఈవో వెంకయ్య... శుక్రవారం రోజున స్వామివారికి నిర్వహించే అభిషేక సేవలో సామాన్య భక్తులకు అవకాశం కల్పించేలా సంచలన నిర్ణయం తీసుకున్నారు...గత కొద్ది రోజులుగా తిరుమల కొండకు భక్తుల పోటెత్తిన నేపథ్యంలో... క్యూలైన్లు భక్తులు గంటల తరబడి వేచివున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం రోజున స్వామివారికి నిర్వహించే అభిషేక సేవకు సంబంధించిన సేవలో టిటిడి జారీ చేసే డిస్టింక్షనారీ కోటాను కుదించి సామాన్య భక్తులు మరింత మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునే విధంగా నిన్న రాత్రి టిటిడి ఆలయ అధికారులతో సంప్రదింపులు జరిపి ఇవాళ ఉదయం ఆ విధానాన్ని అమలు చేసినట్లు వెంకయ్య చౌదరి తెలిపారు... తద్వారా ఇవాళ ఉదయం శ్రీవారి అభిషేక సేవ సమయంలో దాదాపు 5,850 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అయన వివరించారు...గత వారం రోజులుగా రోజుకు 75 వేల నుంచి 91 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారని చెప్పారు... శుక్రవారం రోజున 79 వేల మంది స్వామి వారిని దర్శించుకోవాడం మరో రికార్డు బ్రేక్ అని టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి మీడియా కు తెలియజేశారు...

# భార్యను హతమార్చిన భర్త

**ఖమ్మం (భారత శక్తి)** ఇన్సూరెన్సు డబ్బుల కోసం భర్త ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను దారుణంగా కొట్టి హతమార్చాడు. ఆపై తానే ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించాడు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండాలో దారుణ ఘటన జరగింది. బంధువులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తే తన భార్యని హత్య చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇంటిపై 80 లక్షలు లోన్ ఉంది, ఆమె పేరు మీద కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఉంది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యని చిత్రవద చేసి, చివరకు హత్య చేసినట్లు ఆరోపణ. గతంలో భార్యను కింద పడేసి పిడిగుద్దులతో హింసించిన దృశ్యాలు చూపించి.. భర్త శాడిజాన్ని బంధువులు చూపెట్టారు. 14 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకొని ఇద్దరు బాబులతో తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజి దగ్గరలోని గోల్ తండాలో మీనాక్షి, శివాజీ దంపతులు కాపురం ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం ఉదయం ఆమెను హత్య చేసి ఉరేసుకున్నట్టుగా చిత్రీకరించి నిందితుడు పరారయ్యాడు.

## కేంద్రీయ విద్యాలయం తెచ్చే దమ్ము లేదు కానీ.. గొప్పలకు మాత్రం తక్కువ లేదా?":

**- ఎమ్మెల్యే సంజయ్ పై భోగ శ్రావణి రౌద్రం**

**జగిత్యాల (భారత శక్తి)** జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తక్షణమే అనువైన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో స్వార్థ రాజకీయం చేయడం మానుకోవాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ బాధ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కనీసం ఐదు ఎకరాల స్థలం అవసరమనే నిబంధన తెలిసికూడా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కావాలనే చల్‌గల్ ప్రాంతంలో కేవలం రెండు ఎకరాల స్థలాన్ని చూపిస్తూ కేంద్ర ప్రతిపాదనలు తిరస్కరణకు గురయ్యేలా చేస్తున్నారని మండిపడ్డారు. సమగ్ర పాఠశాల కోసం ఇరవై ఎకరాలు సేకరిస్తున్న ప్రభుత్వం, కేంద్రీయ విద్యాలయంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని, ఎమ్మెల్యే కేవలం తన పాత కాంట్రాక్టు బిల్లుల క్లియరెన్స్ కోసమే అధికార పార్టీలోకి మారారని ఆరోపించారు. తక్షణమే చల్‌గల్ ప్రాంతంలో ఐదు ఎకరాలు కేటాయించి అద్దె భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. జగిత్యాల పురపాలక సంఘం పరిధిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అరవై రెండు కోట్ల రూపాయల నిధుల్లో ఒకటి నుండి నలభై ఎనిమిది వార్డుల వరకు భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, గతంలోనే పూర్తయిన సిమెంట్ రోడ్ల పనులకు మళ్లీ టెండర్లు పిలుస్తూ అరవై కోట్ల రూపాయల మేర కుంభకోణానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరితహారం, రహదారి మధ్య నిరోధకాల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరపాలని పట్టుబట్టారు. అభివృద్ధి హక్కుల బదిలీ తీర్మానం ఆమోదం పొందినా ప్రతిష్టాత్మకమైన యావర్ రోడ్డు విస్తరణను ఎమ్మెల్యే తనకు కావాల్సిన వారి ప్రయోజనాల కోసమే ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, చిత్తశుద్ధి ఉంటే ఆ రోడ్డు విస్తరణను పూర్తి చేసి చూపించాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నలభై రెండో వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, ఉపాధ్యక్షులు పవన్ సింగ్, గదాసు రాజేందర్, గడ్డల లక్ష్మి, దూరిశెట్టి మమత, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో దారుణ ఘటన..!

**- మహారాష్ట్ర లో పులి దాడిలో నలుగురు మహిళలు మృతి..!**

**- ఆకులు ఎరుకోవడానికి వెళ్లిన నలుగురు మహిళలు పులి దాడిలో మృతి .!**

**- భయాందోళనలో గంజేవాహి అటవీ ప్రాంత ప్రజలు.!**



**(భారత శక్తి)** అడవిలో బీడీ ఆకులు ఏరుకోవడానికి వెళ్లిన నలుగురు మహిళలపై ఒకేసారి పులి దాడి చేసి చంపిన సంఘటన మహారాష్ట్రలోని చంద్రపుర్ జిల్లా గంజేవాహి అటవీ ప్రాంతంలో చోటుచేసుకొంది దీంతో సిందేవహి తాలుకాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ఉదయం పెద్ద సంఖ్యలో గ్రామీణ ప్రజలు ఎండిపోయిన బీడీ ఆకులు ఏరుకొనేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్లగా ఉదయం 8 గంటల సమయంలో ఓ పులి మాటువేసి వారిపై దాడి చేసింది దీనితో ఘటనా స్థలంలోనే నలుగురు మహిళలు మృత్యువాత పడ్డారు.మృతులను దాదాజీ మొహర్లే, అనుబాయి దాదాజీ మొహర్లే, సంగీతా సంతోష్ చౌదరీ, సునీతా కౌశిక్ మొహర్లేగా గుర్తించారు. వీరంతా 33 ఏళ్ల నుంచి 45 ఏళ్ల మధ్యవారే...ఈ ఘటన తర్వాత అటవీ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఫారెస్ట్ రేంజి అధికారి అంజలీ సాయంకర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. ఒకేసారి పులి దాడిలో నలుగురు మహిళలు చనిపోవడంతో అటవీ పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.



## యూట్యూబ్ ఛానల్‌పై
# విష్ణుప్రియ ఫిర్యాదు..

సోషల్ మీడియాలో నటీనటుల వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ అసభ్యకరమైన కంటెంట్ పెట్టే వారిపై యాంకర్, నటి విష్ణుప్రియ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నిరంతరం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ 'ప్లే లైక్ ఇంకాగ్నిటో' అనే యూట్యూబ్ ఛానల్‌పై ఆమె హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విష్ణుప్రియ కంప్లైంట్‌తో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణుప్రియ మాట్లాడుతూ... సదరు ఛానల్ నడిపే వ్యక్తి ఒక అమ్మాయి అయ్యుండి కూడా, సెలబ్రిటీ మహిళల క్యారెక్టర్‌ను కించపరుస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతోందని మండిపడ్డారు. తాము ఇండస్ట్రీకి వచ్చింది ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికని, నిజంగా తప్పు చేసినప్పుడు విమర్శిస్తే తలదించుకుని ఒప్పుకుంటామని అన్నారు.

కానీ, డబ్బుల కోసం శరీరం అమ్ముకుంటుంది అంటూ అసత్య ఆరోపణలు చేస్తుంటే ఇంకా నోరు మూసుకుని కూర్చోలేనని, అందుకే తనతో పాటు ఇండస్ట్రీలోని ఆడపిల్లల కోసం ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఒక ఛానల్‌పై చర్యలు ప్రారంభించామని, ఇకపై ఎవరు ఇలాంటి రాంగ్ ఇన్ఫర్మేషన్‌ను ప్రొజెక్ట్ చేసినా వారి యూట్యూబ్ ఛానల్స్‌పై స్ట్రైక్స్ పడేలా, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా ముందుకు వెళతామని విష్ణుప్రియ హెచ్చరించారు.



## 'బాహుబలి' బడ్జెట్ గురించి
# తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

ఒకప్పుడు టాప్ స్టార్ హీరోల సరసన నటిస్తూ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ అగ్ర తారగా ఒక వెలుగు వెలిగింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయితే, ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌కు కాస్త దూరమై, బాలీవుడ్‌లోనే వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది.

తాజాగా తమన్నా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన 'బాహుబలి' చిత్రం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తమన్నా తన ఇంటర్వ్యూలో బాహుబలి బడ్జెట్, ట్రేడ్ రిస్క్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.

"నేటి పరిస్థితులను బట్టి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే బాహుబలి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమైనదిగా అనిపిస్తోంది. కానీ ఆ సినిమా తీస్తున్న సమయంలో ట్రేడ్ లెక్కలు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కేవలం ఒక ప్రాంతీయ భాషకు సంబంధించిన సినిమా కోసం ఆ రోజుల్లోనే రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధారణమైన విషయం కాదు. అప్పటి మార్కెట్ పరిస్థితులను బట్టి వ్యాపార పరంగా చూస్తే.. అది ఫ్లాప్‌కు దారితీసే అత్యంత ప్రమాదకరమైన మార్గం లాగా అనిపించింది. కానీ ఆ రోజుల్లో రాజమౌళి తన విజన్‌ను నమ్మారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఆ చిత్రాన్ని తెరకెక్కించారు కాబట్టే, అంతటి అద్భుతమైన గ్లోబల్ విజయాన్ని సాధించింది. లేదంటే చాలా పెద్ద సమస్యలు ఎదురయ్యేవి" అని తమన్నా జక్కన్న విజన్‌ను కొనియాడింది.

# రుషః మూవీ రివ్యూ



భార్యాల చేతిలో నలిగిపోతూ, వాళ్లు పెట్టే టార్చర్ అనుభవిస్తూ భార్యా బాధితులుగా ఉన్న పాత్రలతో కథలు అల్లుతూ, పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కిన సినిమాలు దాదాపుగా తెలుగులో విజయాలు సాధించాయి. ఇలాంటి కథాంశాలకు వినోదాన్ని జోడించి ఎంటర్‌టైన్ చేయగలిగితే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఆడాళ్ల అహంకారం, ఆడాళ్ల చేతిలో బలైపోయి, అనుమానాలు పడిన మగాళ్ల కథలు, వెతలతో ఇప్పటి వరకు వచ్చిన ప్రతి సినిమా సక్సెస్ సాధించింది. క్షేమంగా వెళ్లి లాభంగా రండి, పెళ్లాం ఊరేళితే, ఎఫ్-2 లాంటి సినిమాలు ఇందుకు ఉదాహరణలు. ఇక ఇలాంటి కథాంశంతో వచ్చిన మరో భార్యా భాదితుల కథే -పురుషః, మరి ఈ పురుషః చిత్రంలో ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అయ్యే అంశాలున్నాయా? ఈ కొత్తటీమ్ చేసిన ప్రయత్నం ఏ మేరకు ఆకట్టుకుంది? అనేది రివ్యూలో తెలుసుకుందాం. గోవింద్ (పవన్ కల్యాణ్), త్రిమూర్తులు (సప్తగిరి), శీను (కసిరెడ్డి), కిస్ (వెన్నెల కిషోర్) చిన్నప్పటి నుంచి ఒకే ఊరిలో కలిసి పెరిగిన స్నేహితులు. వీరిలో కిస్‌కు తప్ప అందరికి పెళ్లి జరుగుతుంది. అయితే భార్యల చేతిలో నలిగిపోతున్న బాధితులుగా ముగ్గురు బాధపడుతుంటారు. వీళ్లంటే భార్యలకు అసలు లెక్కలేదు. నిత్యం గొడవలే. ఇక అనుకోకుండా కిస్ పెళ్లికి ముగ్గురు స్నేహితులు కుటుంబంతో కలిసి వెళతారు. అయితే అక్కడే తమ భర్తల గురించి కొన్ని వాస్తవాలు భార్యలకు తెలుస్తాయి. భర్తల నిజ స్వరూపం తెలుసుకున్న భార్యలు ఏం చేశారు? వాళ్లు చేసిన పనులతో భర్తలు ఎలాంటి ఇబ్బందులు ఫేస్ చేయాల్సి వచ్చింది? భార్యలు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకున్న తరువాత జరిగిందేమిటి? కిస్ వల్ల తెలిసిన నిజాలు ఏమిటి? వాటి వల్ల ఈ ముగ్గురి స్నేహితుల కాపురాల్లో జరిగిందేమిటి? అనేది మిగతా కథ. ప్రస్తుతం సమాజంలో భార్యా భాదితులు ఎక్కువగా ఉన్నారనే తలంపుతో దర్శకుడు రాసుకున్న కథ ఇది. అలాంటి వాళ్లు అందరూ ఈజీగా అందరూ కనెక్ట్ అయిపోతారని ఈ కథకు కాస్త వినోదాన్ని జోడించి దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. సినిమా ప్రారంభం నుంచే భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కోర్టులు అంటూ ఈ కామెడీ కథను కాస్త సీరియస్‌గా మొదలుపెట్టారు. ప్రారంభంలో కాస్త బోరింగ్‌గా అనిపించిన ఫస్టాఫ్‌లో కిస్‌గా వెన్నెల కిషోర్ పాత్ర ఎంట్రీతో కథ కాస్త ఊపందుకుంది. ముఖ్యంగా వెన్నెల కిషోర్ శోభనం ఏపిసోడ్, ఆ సమయంలో ముగ్గురు స్నేహితుల చిన్నప్పటి రాసలీలలు డైరీలో భార్యలు చదివే సన్నివేశాలు ఆడియన్స్‌కు కావాల్సినంత వినోదాన్ని అందించింది. ఈ సన్నివేశాలు మినహా ఫస్టాఫ్‌లో సీన్స్ అన్నీ సాగదీతలా బోరింగ్‌గా అనిపించాయి. ఇలాంటి కథతో చేసే సినిమాకు హిలేరియస్ కామెడీ ఉంటేనే వర్కవుట్ అవుతుంది. అక్కడక్కడ నవ్విస్తూ, ఎక్కువగా విసిగిస్తూ ఉంటే ఆడియన్స్‌ను ఆకట్టుకోవడం కష్టమే. ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలను చూస్తుంటే ఇంతకు ముందు వచ్చిన ఈ తరహా సినిమాల్లోని సన్నివేశాలను కాపీ చేసినట్లుగా అనిపించాయి. కొత్త తరహా సన్నివేశాలకు ఏ మాత్రం ప్రయత్నించలేదు. ముఖ్యంగా ముగ్గురు స్నేహితులు జడ్జ (వీటీవీ గణేష్)కి తమ కథను చెప్పుకునే సీన్స్ లెంగ్తీగా, స్లో అనిపిస్తాయి. స్లోగా, నీరసంగా కదులుతున్న ఈ సినిమాలో వేగం పెంచింది మాత్రం వెన్నెల కిషోర్ పాత్రే. ఆయన తన టైమింగ్‌తో, డైలాగ్స్‌తో అలరించాడు. సెకండాఫ్‌లో ఫ్రెంచ్ అమ్మాయి, హీరోకి వచ్చే ప్రేమ సన్నివేశాలు రక్తికట్టలేదు. అక్కడక్కడ నవ్వించిన ఈ సినిమాలో ఎమోషన్స్ పండించడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. కథగా ఫర్వాలేదనిపించినా, రైటింగ్ పరంగా పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. కామెడీ డోస్ సరిపోలేదు. అందుకే 'పురుషః' పూర్తిస్థాయిలో అలరించలేదు. ఈ చిత్రంలో హీరోగా నటించిన పవన్‌కల్యాణ్ నటన పరంగా పర్వాలేదనిపించాడు. అయితే నటనలో మరింత పట్టు సాధించాల్సిన అవసరం ఉంది. వెన్నెల కిషోర్ తనదైన శైలిలో వన్‌మ్యాన్ షో చేశాడు. సప్తగిరి కామెడీ కాస్త రిలీఫ్‌గా అనిపించింది. ఈ సినిమాలో కసిరెడ్డి పోషించిన పాత్రను చూస్తుంటే కంటిన్యూగా ఒకే తరహా పాత్రలు చేస్తున్నాడా? అనే సందేహం కలుగుతుంది.

ఆయన పాత్రలు రొటిన్ అయిపోతున్నాయి. వీటీవీ గణేష్ డైలాగ్ డెలివరి, బాడీ లాంగ్వేజ్ సీన్స్ వల్ల సన్నివేశాలు మరింత స్లోగా అపిపించాయి. హీరోయిన్‌లుగా నటించిన ముగ్గురు విషిక, రాయంచ, హాసిని సుధీర్‌లు తమ పాత్రలకు న్యాయం చేశారు. పాటలు ఆకట్టుకోలేదు.నేపథ్య సంగీతం గురించి ప్రత్యేకంగా చెప్పుకునే స్థాయిలో లేదు. నిర్మాణ విలువలు పర్వాలేదు. కథకు తగ్గట్టుగా ఖర్చు పెట్టారు. ఓవరాల్‌గా పురుషః పూర్తిస్తాయిలో అలరించకపోయినా..అక్కడక్కడా మాత్రం నవ్వులు పంచింది.

## కంగనా రనౌత్‌కు
# రహస్యంగా పెళ్లయిందా?..
### - వైరల్ అయిన మంగళసూత్రం



నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? సోషల్ మీడియాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. మెడలో మంగళసూత్రంతో కంగనా కనిపించిన ఒక వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో ఈ ఊహాగానాలకు తెరలేచింది. అయితే, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అదంతా సినిమా చిత్రీకరణలో భాగమని తేలింది.

### ఏం జరిగింది?

ప్రముఖ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కంగనా రనౌత్‌కు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అందులో కంగనా సంప్రదాయ దుస్తుల్లో, మెడలో మంగళసూత్రంతో కనిపించారు. ఈ వీడియో చూసిన అభిమానులు, నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. కంగనా ఎవరికీ చెప్పకుండా రహస్యంగా పెళ్లి చేసుకున్నారేమోనని కామెంట్ల రూపంలో ప్రశ్నల వర్షం కురిపించారు. కంగనా వైపు నుంచి గానీ, ఆమె బృందం నుంచి గానీ వెంటనే ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.

### అసలు నిజం ఇదే!

అయితే, ఈ ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టమైంది. కంగనా ధరించిన మంగళసూత్రం ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించింది కాదు. 2014లో విడుదలై భారీ విజయం సాధించిన 'క్వీన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'క్వీన్ 2' సినిమాలోని పాత్ర కోసం ఆమె ఆ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. అందులో భాగంగానే కంగనా ఈ గెటప్‌లో ఉన్నారని తెలిసింది.'క్వీన్ 2' చిత్రాన్ని నిర్మిస్తున్న విషయాన్ని దర్శకుడు వికాస్ బహల్ సైతం ఇటీవల ధృవీకరించారు. "మేము కొంతకాలంగా 'క్వీన్ 2'పై పనిచేస్తున్నాం. చివరికి ఒక స్పష్టమైన రూపం వచ్చింది" అని ఆయన పింక్‌విల్లాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదటి భాగంలో పెళ్లి రద్దవ్వడంతో ఒంటరిగా హనీమూన్‌కు యూరప్ వెళ్లే 'రాణి మెహ్రా' అనే యువతి పాత్రలో కంగనా నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'మధువిధు' మూవీ రివ్యూ!



సాధారణంగా మలయాళం నుంచి థ్రిల్లర్ కాన్సెప్ట్ తో కూడిన సినిమాలు ఎక్కువగా వస్తుంటాయి. ఈ జోనర్ పై మలయాళ మేకర్స్ మరింత పట్టు చూపుతుంటారు. అయితే ఈ వారం మలయాళం నుంచి ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమానే 'మధువిధు'. విష్ణు అరవింద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఏప్రిల్ 23వ తేదీన థియేటర్లకు వచ్చింది. షరాఫుద్దీన్ - కల్యాణి పణిక్కర్ జంటగా నటించిన ఈ సినిమా, ఈ రోజు ( మే 22వ తేదీ) నుంచి 'సోనీలివ్'లో ఐదు భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కేరళ ప్రాంతంలో .. ఎర్నాకులం పరిధిలో 'కొచ్చాంబళం' అనే ఒక ఊళ్లో రాజ్ కుమార్ ఫ్యామిలీ నివసిస్తూ ఉంటుంది. తన తండ్రి .. తమ్ముడు అంబరీష్ .. కొడుకులు అమృత రాజ్ (షరాపుద్దీన్)విమల్ రాజ్ (అమల్ జోస్) కలిసి నివసిస్తూ ఉంటారు. ఆడదిక్కు లేని కుటుంబాన్ని అతికష్టం మీద నెట్టుకుంటూ వస్తుంటారు. అమృత్ రాజ్ ఒక కేఫ్ నడుపుతూ ఉంటాడు. అతని తమ్ముడు విమల్ రాజు యూ ట్యూబర్ గా బిజీ. ఇక వాళ్ల బాబాయ్ చేసేది కేబుల్ టీవీ బిజినెస్. అదే ఊళ్లో మార్కోస్ (శశి కుమార్)కి స్నేహ (కల్యాణి పణిక్కర్) సోఫియా (అనుశ్రేయ రాజన్) అనే కూతుళ్లు ఉంటారు. మార్కోస్ చెల్లెలు మెర్సీ (శ్రీ జయ నాయర్) ఆమె కూతురు 'మిలి' కూడా అతని దగ్గరే ఉంటూ ఉంటారు. అందుకు కారణం మెర్సీని ఆమె భర్త మోసం చేసి వెళ్లిపోవడమే. స్నేహనీ .. ఆమె చెల్లెలు సోఫీయాను, జోయెల్ - టామ్ అనే అన్నదమ్ములకు ఇచ్చి పెళ్లి చేయాలని మార్కోస్ నిర్ణయించుకుంటాడు. అందుకు అందరూ ఒప్పుకుంటారు కూడా.రాజ్ కుమార్ భార్య సరోజిని చనిపోయిన దగ్గర నుంచి ఆ ఇంట్లోకి ఆడమనిషి అంటూ కాలు పెట్టదు. రాజ్ కుమార్ తమ్ముడికి గానీ .. ఆయన ఇద్దరు కొడుకులకు గాని సంబంధాలు కుదరవు. అందుకు కారణం ఆ ఇంటికి నాగదోషం ఉందనే ప్రచారం జరగడమే. అందువలన రాజ్ కుమార్ తమ్ముడు .. ఆయన కొడుకులు పెళ్లిపై ఆశలు వదులుకుంటారు. వంతుల వారీగా వంట చేస్తూ కాలక్షేపం చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అమృత్ రాజ్ - స్నేహ ఇదద్రూ ప్రేమలో పడతారు .. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. ఈ విషయాన్ని గురించి ఇరు కుటుంబాలవారు మాట్లాడుకుంటారు. అమృత రాజ్.. స్నేహ పెళ్లికి ఏర్పాట్లు జరుగుతూ ఉండగా, స్నేహ మేనత్త మెర్సినీ, అమృత్ రాజ్ తండ్రి రాజ్ కుమార్ రహస్యంగా పెళ్లి చేసుకుంటాడు. అప్పుడు ఏం జరుగుతుంది? ఆ సంఘటనతో కథ ఎలాంటి మలుపు తిరుగుతుంది? అనేది కథ.సాధారణంగా ఆడదిక్కులేని ఇంటికి పిల్లను ఇవ్వకపోవడమనే ఒక ఆలోచన పూర్వీకుల నుంచి కనిపిస్తుంది. ఇక ఏదైనా కుటుంబానికి దోషం ఉందనే ప్రచారం జరిగితే కూడా, ఆ ఇంట్లో వాళ్లకి పెళ్లి కావడం కష్టమే. అలాంటి ఒక సమస్యను ఆ కుటుంబ సభ్యులు ఎలా అధిగమిస్తారు? వాళ్ల జీవితాలను పెళ్లి అనేది ఎలా ప్రభావితం చేస్తుంది? అనే ప్రధానమైన అంశం చుట్టూ ఈ కథను అల్లుతూ వెళ్లారు. ఇది ఒక విలేజ్ చుట్టూ .. రెండు కుటుంబాల చుట్టూ తిరిగే కథ. ఒక ఇంటికి రాజ్ కుమార్ యజమాని. అతను తన తమ్ముడికీ .. ఇద్దరు కొడుకులకు పెళ్లి చేయవలసి ఉంటుంది. మరొక ఇంటికి యజమాని మార్కోస్. తన ఇద్దరి కూతుళ్లకు, ఒక మేనకోడలికి పెళ్లి చేయవలసిన బాధ్యత అతనిపై ఉంటుంది. 'పెళ్లి' అనేది ఈ రెండు కుటుంబాలలో ఎలాంటి సమస్యలు సృష్టిస్తుందనేది ఆవిష్కరించిన విధానం ఆకట్టు కుంటుంది. నాగదోషం ఉందని రాజ్ కుమార్ ఇంటికి ఎవరూ పిల్లనివ్వరు. అలాంటి పరిస్థితుల్లో ఆ ఇంటికి చెందిన మగాళ్లంతా ఒక్కొక్కరూ లవ్ లో పడిన తీరును డిజైన్ చేసుకున్న విధానం చాలా సరదాగా అనిపిస్తుంది. అలకలు .. బుజ్జగిం పులు .. వేడుకలు .. వేదనలు .. ఇలా అన్నింటినీ కలుపుకుంటూ ఈ కథను ముందుకు తీసుకెళ్లడం మెప్పిస్తుంది. ముఖ్యంగా పట్టె మం చం చేయించడం .. వద్దనడం, తరచూ ఒకే దగ్గర కేబుల్ వైర్ తెగిపోవడం వంటి సన్నివేశాలు నవ్వు తెప్పిస్తాయి.దర్శకుడు కథాకథనాలను తయారు చేసుకున్న తీరు బాగుంది. అలాగే పాత్రలు .. స్వరూప స్వభావాలను ఆవిష్కరించిన విధానం సరదాగా సాగుతూ ఆకట్టుకుంటుంది. విశ్వజిత్ ఫొటోగ్రఫీ .. హేషమ్ అబ్దుల్ వాహెబ్ సంగీతం .. క్రిస్టీ సెబాస్టియన్ ఎడిటింగ్ ఫరవాలేదు. స్త్రీలైనా .. పురుషులైనా పెళ్లి అనే మాటకు దూరంగా ఉంటూ పొందే స్వేచ్ఛ వేరు.

పెళ్లి చేసుకుని పొందే సంతోషం వేరు. పెళ్లి అనేది ఒక పంజరం లాంటిదని చాలామంది భావిస్తుంటారు. కానీ పెళ్లి అనేది ఒక అందమైన బంధం అనే సందేశాన్ని ఇచ్చిన సినిమా ఇది. బోర్ కొట్టకుండా సింపుల్ కంటెంట్ తో సరదాగా సాగిపోయే సినిమా ఇది.

# విశాఖకు నగరానికి మహర్దశ

**విశాఖపట్టణం, (భారత శక్తి)**విశాఖ నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల మేర సెమీ రింగురోడ్డు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్రయానికి ఏడు కనెక్టింగ్ రోడ్లు, బీచ్ కారిడార్‌తో పాటు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుస్తూ ఆర్థిక కారిడార్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖపట్నం నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను అమలు చేస్తోంది. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు 6,836 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న వీఎంఆర్డీఏ పరిధిని మరింత పటిష్టం చేస్తూ.. నగరం నలుమూలలా విస్తరించేలా చర్యలు చేపట్టారు.విశాఖ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించడానికి రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల పొడవైన సెమీ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఈ నెలాఖరు నాటికి సిద్ధం కానుంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే.. నగరం మధ్యలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా హైవేలకు అనుసంధానం అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి.నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రాధాన్యతనిస్తూ.. దానికి ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగిలినవి తుది దశలో ఉన్నాయి. విశాఖ నగరం నుంచి భోగాపురం వరకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా ప్రత్యేక బీచ్ కారిడార్‌ను కూడా ప్రతిపాదించారు. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా సముద్ర తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుంది.నగరవాసుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖలోని 95 శాతం ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. అలాగే మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన 90 శాతం వినతులను అధికారులు పరిష్కరించారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మార్చడమే లక్ష్యంగా.. విశాఖ ఎకనామిక్ కారిడార్‌ను బలోపేతం చేస్తూ ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు విశాఖను గ్లోబల్ సిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని అధికారులు వెల్లడించారు.

# ఎట్టకేలకు నెరవేరిన కోరిక

## - 12 ఏళ్ల తర్వాత మోక్షం

**విశాఖపట్టణం (భారత శక్తి):** ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.. ఎట్టకేలకు రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కొత్త రైల్వే జోన్ 2026 జూన్ 1 నుంచి అధికారికంగా అమల్లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. విశాఖ జోన్ పరిధిలోకి విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, గుంతకల్లు డివిజన్లు వచ్చేశాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కొత్త రైల్వే డివిజన్ రాయగడ కేంద్రంగా ఏర్పాటైంది.. వాల్తేరు డివిజన్‌ను విభజించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ పనిచేస్తుందని తెలిపారు. గత నెల 28న విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విశాఖ కొత్త రైల్వే జోన్ ఏర్పాటుపై ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి నోటిఫై చేస్తామన్నారు.. చెప్పినట్టుగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.తాజాగా గెజిట్ విడుదల చేయడంతో.. ఇకపై దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే ఉంటాయి. అలాగే మొన్నటి వరకు ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఉన్న ఇచ్ఛాపురం టు పలాస రైలు మార్గం విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే రాయచూర్ - వాడి సెక్షన్‌ను గుంతకల్ డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్చారు. గుంటూరు డివిజన్‌లో ఉన్న పగిడిపల్లి - విష్ణుపురం మార్గం సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఉన్న కొండపల్లి - మోటుమర్రి మార్గాన్ని విజయవాడ డివిజన్‌కు మార్చారు. సింగపూర్ రోడ్ - విజయనగరం రాయగడ, విశాఖపట్నం డివిజన్ల మధ్య కొత్త సరిహద్దుగా ఫిక్స్ అయ్యింది. రైల్వే బోర్డు సౌత్ కోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య సరిహద్దుల వివరాలను గెజిట్‌లో పేర్కొంది. జూన్ 1, 2026 నుంచి కొత్త రైల్వే జోన్‌తో పాటుగా ఈ మార్పులు అమల్లోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. చివరికి 2019 ఫిబ్రవరిలో కొత్త జోన్ ఏర్పాటు చేయడంపై ప్రకటన చేశారు.. ఆ తర్వాత ఎలాంటి ప్రకటన రాలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. చివరికి 2025 జనవరిలో కేంద్రం డీపీఆర్‌కు ఆమోదం తెలపగా.. ఆ వెంటనే ప్రధాని మోదీ విశాఖపట్నం వచ్చిన సమయంలో రైల్వే జోన్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్త రైల్వే జోన్‌కు అవసరమైన అధికారులు ఇప్పటికే నియమించారు. అలాగే ఇతర రైల్వే డివిజన్ల నుంచి కొత్త విశాఖపట్నం జీఎం ఆఫీస్‌లో పనిచేయడానికి ఆప్షన్లు కోరగా.. ఏకంగా 3వేలమంది ఆసక్తి కనబరిచారు. త్వరలోనే మిగిలిన ఉద్యోగుల్ని నియమించే అవకాశం ఉంది. ఇప్పుడు తాజాగా కేంద్రమైన గెజిట్ నోటిఫికేషన్ రావడంతో అధికారిక కార్యకలాపాలు జూన్ 1 నుంచి ప్రారంభంకానున్నాయి.

# కూటమి వైపు చూస్తున్న వైసీపీ నేతలు

**విజయవాడ (భారత శక్తి):** ఏపీలో రాజ్యసభ పదవుల సందడి మొదలైంది. నలుగురు పదవీ విరమణ చేయనున్నారు. ఆ నాలుగు పదవులు కూటమికే దక్కనున్నాయి. అయితే రాజ్యసభ పదవులకు ముగ్గురు వైసీపీ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో ఇద్దరు పరిస్థితి ఏంటనేది తెలియాల్సి ఉంది. వారిద్దరూ తెలుగుదేశం పార్టీలో చేరుతారన్న ప్రచారం నడుస్తోంది. అందులో ఒకరు బీజేపీ లోకి వెళ్లిన ఆళ్ల అయోధ్యరామిరెడ్డి లేదన్న టాక్ నడుస్తోంది. ప్రధానంగా పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మధ్య ఇప్పుడు కొత్త ప్రచారం మొదలైంది. ఇందులో సుభాష్ చంద్రబోస్ టిడిపి వైపు.. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బిజెపి వైపు వెళ్లారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వచ్చేనెల 21తో వారి రాజ్యసభ పదవీకాలం ముగియనుంది. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక కోసం ఈరోజు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది.ఏపీ నుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళనత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అందులో సతీష్ టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు. ఏడాది కిందట ఆయనకు రాజ్యసభ పదవి దక్కింది. ఆ సమయంలోనే మరోసారి రెన్యువల్ చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పరిమళనత్వాన్ని బిజెపి కోటాలో అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశమిచ్చింది. అయితే ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తో పాటు పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజకీయ అడుగులు ఎటు వేస్తారా అనే చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం సాగుతోంది.అది నుంచి ఆళ్ల ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వస్తోంది. పార్టీకి అండదండగా నిలుస్తూ వచ్చారు అయోధ్య రామిరెడ్డి. ఆయన స్వతహాగా పారిశ్రామికవేత్త కూడా. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయన వెంట అడుగులు వేస్తారు. అందుకే జగన్ ఆయనకు సుదీర్ఘకాలం రాజ్యసభ పదవి కట్టబెట్టారు. ఆయన సోదరుడు ఆళ్ల రామకృష్ణారెడ్డికి మంగళగిరి టికెట్ ఇచ్చారు రెండుసార్లు. రామకృష్ణారెడ్డి రెండుసార్లు కూడా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం మొండి చేయి చూపారు. అప్పటినుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు రాజ్యసభ పదవీకాలం ముగియనుండటంతో ఏదో ఒక నిర్ణయానికి వస్తారని పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది.పిల్లి సుభాష్ చంద్రబోస్ ది అదే పరిస్థితి. ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ మంత్రిగా కూడా వ్యవహరించారు. తర్వాత జగన్ వెంట అడుగులు వేశారు. ఆ పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అందుకే జగన్ ఆయనకు రాజ్యసభ అవకాశమూ ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ అడిగితే జగన్ నిరాకరించారు. అప్పటినుంచి ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడిచింది. ఇప్పుడు భవిష్యత్తులో కుమారుడికి వైసీపీ టికెట్ దక్కేలా లేదు. అందుకే ఆయన సీరియస్ గా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే ఇద్దరు రాజ్యసభ పదవులు వదులుకున్న తర్వాత వైసీపీకి గుడ్ బై చెబుతారన్న టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# రోడ్డు ప్రమాదంలో 30 గొర్రెలు మృతి

**మార్కాపురం (భారత శక్తి)**మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో గురువారం అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న గొర్రెల గుంపుపైకి ఓ ప్రైవేట్ బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంతో రైతు దాదాపు రూ. 2 లక్షల మేర ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# ఆళ్లగడ్డలో వేడెక్కుతున్న రాజకీయాలు

**కర్నూలు (భారత శక్తి):** నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది.ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి. మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి. అక్క, చెల్లెలు.. భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయమని కన్ఫామ్ అయింది. సినీ నటుడు, మౌనిక భర్త మంచు మనోజ్ తన భార్య పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. భూమా మౌనికకు రాజకీయాలు కొత్త కాదన్న మనోజ్..భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయలసీమతో పాటు కర్నూలు, ఆళ్లగడ్డ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి దంపతులు తమ మార్క్ పాలిటిక్స్‌తో ప్రత్యేక గుర్తింపు, పేరు సంపాదించుకోవడమే కాదు..కీలక పాత్ర పోషించారు.నాగిరెడ్డి, శోభ మరణానంతరం..వారి కుటుంబంలో ఇద్దరు బిడ్డలు, కుమారుడు రాజకీయ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు. భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన అఖిలప్రియ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె టీడీపీ తరఫున ఆళ్లగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.భూమా నాగిరెడ్డి దంపతుల రెండో కుమార్తె, మంచు మనోజ్ సతీమణి మౌనిక కూడా ఇప్పుడు రాజకీయాలపై ఆసక్తిగా చూపిస్తున్నారు. మంచు మనోజ్ ఈ విషయాన్ని కన్ఫామ్ చేయడంతో పాటు..మౌనికది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనికారెడ్డి పొలిటికల్ అరంగేట్రంపై రకరకాల ఊహాగానాలు స్టార్ట్ అయ్యాయి. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు, ఒక సోదరుడు రాజకీయ వారసత్వం కోసం పోటీ పడే పరిస్థితి ఏర్పడిందన్న చర్చ స్టార్ట్ అయింది. అఖిలప్రియకు గతంలో మౌనిక రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయానికి సహకరించారు. వారి సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కూడా అఖిలప్రియ వెంట నడుస్తున్నారుమౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారెటు అన్నది బిగ్ క్వశ్చన్‌గా మారింది. ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏ పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయి. మంచు మనోజ్, భూమా మౌనిక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశంపై కీలక వ్యాఖ్యలే చేశారు. కానీ తన సతీమణి మౌనిక ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ కుటుంబం టీడీపీకి సన్నిహితంగా ఉంటోంది. తరచుగా మంత్రి నారా లోకేశ్‌తో మనోజ్ భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీతోనే వీరి రాజకీయాలు కొనసాగుతాయా? లేక వైసీపీ, జనసేన, బీజేపీలో ఏదో ఒక పార్టీ వైపు చూస్తారా.? అనేది స్పష్టత రావాల్సి ఉంది.ఇక భూమా కుటుంబానికి టీడీపీ, వైసీపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. భూమా దంపతులు ఈ రెండు పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులు అయ్యారు. దాంతో టీడీపీలో అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ సాగుతోంది. గతంలో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలో పార్టీలో భూమా దంపతులు పనిచేయడంతో..మౌనిక జనసేన వైపు వెళ్లొచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. మరోవైపు మంచు మనోజ్ తండ్రి మోహన్‌బాబు, సోదరుడు విష్ణు వైసీపీతో సంబంధాలు మెయింటెన్ చేస్తున్నారు మంచు విష్ణుకు అతని భార్య తరఫున. .వైసీపీ అధినేత జగన్ బంధువు అవుతారు. దీంతో మనోజ్ అటువైపు వెళ్లకపోవచ్చన్న టాక్ నడుస్తోందిప్రస్తుతానికి అయితే భూమా మౌనికా రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కన్ఫామ్ కావడంతో. .కర్నూలు జిల్లా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్ స్టార్ట్ అయి oది. అక్కా, చెల్లెలు ఇద్దరూ కోఆర్డినేట్ చేసుకుని రాజకీయంగా ముందుకు సాగుతారా? లేక రాజకీయ వారసత్వం కోసం చెరో పార్టీ నుంచి ఎదురెదురుగా పోటీ పడుతారా? అనేది చూడాలి.

# అటాక్ మోడ్‌లోకి వైసీపీ...

**విజయవాడ,(భారత శక్తి)** ఏపీ పొలిటికల్ గేమే సెపరేట్. ఏ చిన్న అంశాన్ని అయినా రాజకీయ అస్త్రంగా వాడుకునేందుకు అటు కూటమి..ఇటు వైసీపీ ఏ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి అడపాదడపా పార్టీ యాక్టివిటీ, నేతల ప్రెస్‌మీట్లు తప్ప..వైసీపీ దూకుడుగా సర్కార్ మీద అటాక్ చేసింది లేదు. అయినా మీటింగ్ ఏదైనా, సమావేశం మరేదైనా ఫ్యాన్ పార్టీని టార్గెట్ చేస్తూనే ఉన్నారు టీడీపీ నేతలు. మొన్నటివరకు మావిగన్ రచ్చ..అంతకముందు నకిలీ మద్యం అరెస్టులు, దాడులతో వైసీపీని కార్నర్ చేశారు. ఆ తర్వాత వైఎస్ మరణం అంటూ జగన్‌ను టార్గెట్ చేసి బొత్సను ఇరకాటంలో పెట్టేలా పొలిటికల్ గేమ్‌కు తెరదీశారు. లేటెస్ట్‌గా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ పిలవడం స్టార్ట్ చేశారు.సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ సహా టీడీపీ నేతలంతా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రచారం కాస్త గ్రామ స్థాయి వరకు చేరి.. కింది స్థాయి టీడీపీ నేతలు కూడా ఫ్యాన్ పార్టీని గొడ్డలి పార్టీగా పిలుచుకునే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. టీడీపీ చేస్తున్న పొలిటికల్ టీజింగ్‌కు..వైసీపీ నుంచి సరైన కౌంటర్లు పడటం లేదన్న టాక్ ఉంది. మాజీమంత్రులు పేర్నినాని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారు రియాక్ట్ అయినా..వారి వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లలేదన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. చంద్రబాబు నుంచి సాధారణ కార్యకర్త వరకూ గొడ్డలి పార్టీ అంటూ వైసీపీకి నామకరణం చేసి మరీ పేరుని ఫిక్స్ చేయడంతో ఫ్యాన్ పార్టీకి బానే డ్యామేజ్ అవుతుందన్న గుసగుసలు మొదలయ్యాయి.ఏడేళ్ల క్రితం 2019 ఎన్నికల ముందు జరిగిన వివేకానందరెడ్డి హత్యను ఉదహరిస్తూ..గొడ్డలితో వేటు వేసి చంపేశారని..తన మీద తోసేసే ప్రయత్నం చేశారని పదేపదే బహిరంగ సభలలో చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. వైసీపీ వారే ఆ హత్య చేసి తనని లాగాలని చూశారని విమర్శిస్తూ గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారు. ఇక మంత్రులు, నాయకులు అంతా కూడా గొడ్డలి పార్టీ అంటూ వైసీపీపై బిగ్ సౌండ్ చేస్తున్నారు. ఈ విమర్శలకు స్ట్రాంగ్ ఆన్సర్ చెప్పలేక వైసీపీ తన మీద పడిన ఆ పేరుని తుడుచుకోలేక సతమతం అవుతోందన్నది ఓపెన్ సీక్రెట్. ఒక విధంగా చూస్తే వైసీపీ డిఫెన్స్‌లో పడిందన్న టాక్ వినిపిస్తోంది. అధికార టీడీపీ చేసే విమర్శలకు వివరణ ఇస్తున్నా..అగ్రెసివ్ మోడ్‌లో అటాక్ చేయలేకపోతోంది. దాంతో గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ చేస్తున్న ప్రచారం జనంలో నలుగుతోంది. అది కాస్త ఎంతదాకా వెళ్తోంది అన్నదే వైసీపీలో చర్చగా ఉంది. అయితే నేరుగా జగనే..కౌంటర్ ప్లాన్ చేశారని..అందుకే మీడియా ముందుకొచ్చి మరీ గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ పెట్టిన పేరుకు రివర్స్ అటాక్ చేశారని అంటున్నారుఎవరిది గొడ్డలి పార్టీ అంటూ టీడీపీపై రివర్స్ అటాక్ చేశారు జగన్. ఎవరిది గన్ కల్చర్..ఎవరివి హత్యా రాజకీయాలు అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబంలో ముగ్గురు బలైపోయారు..తాము బాధితులం..బలైపోయింది కూడా తామేనని చెప్పుకొచ్చారు. తన తాత రాజారెడ్డిని చంపింది టీడీపీ వాళ్లు కాదా.? అప్పుడు చంద్రబాబు సీఎంగా లేరా అంటూ క్వశ్చన్ చేశారు. వైఎస్ఆర్‌ను పులివెందులకే పరిమితం చేయాలనే రాజకీయ కోణంతో తన తాతను హత్య చేశారని ఆరోపించారు. నిందితులను హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో దాచిపెట్టి కాపాడలేదా అంటూ ప్రశ్నించారు. తన నాన్నను అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తానని చంద్రబాబు అన్నారని..అలా అన్న రెండు రోజులకు హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ఆర్ చనిపోయారన్నారు జగన్.వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబు అధికారంలో ఉన్నారని గుర్తు చేశారు. బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైరింగ్ ఘటనను ప్రస్తావించారు జగన్. హరికృష్ణ యాక్సిడెంట్‌లో చనిపోతే..చంద్రబాబు పరామర్శకు పోయి కేటీఆర్‌తో పొత్తులపై మాట్లాలేదా? ఎన్టీఆర్ చావుకు చంద్రబాబు కారణం కాదా.? అంటూ ఎకరవు పెట్టారు. వంగవీటి రంగాను దారుణంగా నరికి చంపినప్పుడు చంద్రబాబు సీఎంగా ఉన్నారన్న విషయం మర్చిపోవద్దన్నారు. రంగా హత్యలో చంద్రబాబు పాత్రపై హరిరామజోగయ్య తన పుస్తకంలో రాసుకున్నారని చెప్పారు. చంద్రబాబు కుట్రలపై తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకంలో వివరంగా రాశారన్నారు. తాను మంచివాడిని కాబట్టే తన తాతను చంపిన వాళ్లు ప్రశాంతంగా బతుకుతున్నారన్నారు జగన్. అయితే జగన్ ఇన్ని విషయాలను ప్రస్తావించినా ..గొడ్డలి పార్టీ అనే పేరు జనంలో నుంచి పోయేదెట్లా అనే చర్చ అయితే కొనసాగుతోంది

# రామ్మోహననాయుడుకు పదవీ గండం...

**శ్రీకాకుళం(భారత శక్తి)**కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న బలమైన చర్చ నడుస్తోంది. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. ఈ తరుణంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. కొత్త టీం రావడంతో పాటు కొందరి మంత్రుల ఉద్వాసన ఉండబోతుందన్న టాక్ కూడా ఉంది. కొందరి మంత్రి పదవులు చేర్పులు మార్పులు ఖాయమన్న చర్చ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు ఉంటుందన్న టాక్ నడుస్తోంది. పౌర విమానయాన శాఖ నుంచి ఆయనకు వేరే శాఖకు బదిలీ చేస్తారని కూడా తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పరిధిలో ఇటీవల జరిగిన పరిణామాలతో రామ్మోహన్ నాయుడు మార్పు అనివార్యం అని సమాచారం. అయితే రామ్మోహన్ నాయుడుకు ఏ శాఖ ఇస్తారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.శ్రీకాకుళం ఎంపీగా మూడోసారి విజయం సాధించిన కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకున్నారు. ఎన్డీఏలో తెలుగుదేశం కీలక భాగస్వామి కావడంతో రామ్మోహన్ నాయుడుకు కీలకమైన పౌర విమానయాన శాఖ దక్కింది. అయితే పౌర విమానయాన శాఖ అనేది ఇప్పటికే ప్రైవేటీకరణ ఎక్కువగా జరిగింది. దీంతో ఆ శాఖ పరిధిలో చేసే అవకాశం ఏదీ లేదు. 2014లో కూడా ఎన్డీఏలో కీలక భాగస్వామ్యం పార్టీగా టిడిపి ఉండేది. ఆ సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా అశోక్ గజపతిరాజు వ్యవహరించేవారు. 2018లో టిడిపి ఎన్ డి ఏ కు గుడ్ బై చెప్పిన తర్వాత ఆ పదవిని వదులుకున్నారు అశోక్ గజపతిరాజు. దానిని కొనసాగింపుగా రామ్మోహన్ నాయుడుకు ఆ పదవి దక్కింది.

అయితే పౌర విమానయాన శాఖలో నిత్యం ఏదో ఒక వివాదం జరుగుతూనే ఉంది. దీంతో అది రామ్మోహన్ నాయుడుకు మైనస్ గా మారింది. అందుకే ఆయన శాఖ మార్పు ఉంటుందన్న టాక్ మొదలైంది.రామ్మోహన్ నాయుడుకు కొత్తగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా అవకాశం దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే ఆ పదవిని ఆయన తండ్రి కింజరాపు ఎర్రం నాయుడు నిర్వర్తించారు. 1996 సమ యంలో జాతీయస్థాయిలో కూటమి ప్రభుత్వాలు నడుస్తుండేవి. ఆ సమయంలో టిడిపి కీలకంగా ఉండేది. అందుకే ఎర్రం నాయుడుకు గ్రామీణాభివృద్ధి శాఖతోపాటు పంచాయతీరాజ్ శాఖ దక్కింది. ఒక విధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఎర్రం నాయుడు ప్రాబల్యం ఆశాఖ ద్వారానే పెరిగింది. ఇప్పు డు మరోసారి రామ్మోహన్ నాయుడుకు అదే శాఖ కేటాయిస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## ఒక సీఎం రాయిని పాతారు..

# ఒక సీఎం మొక్కలు నాటారు

- అంతకుమించి పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ చేసింది ఏమిటి..
- కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా..
- కెసిఆర్ వచ్చాకే ఐదు జలాశయాలు పూర్తి చేశారు..
- ఒక్క లక్ష్మీదేవిపల్లి మాత్రమే పెండింగ్..
- మమ్మల్ని విమర్శించడం కాదు.. దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి పూర్తి చేయండి..
- కాంగ్రెస్ కు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సవాల్

**(భారత శక్తి)** దేశంలో 80 ఏళ్ల పాలన వ్యవస్థలో అత్యధిక శాతం కాంగ్రెస్ పార్టీ ఉంది.. తెలుగుదేశం పార్టీ కూడా ఇక్కడ అధికారం చలాయించింది.. కానీ ఏ ప్రభుత్వ హయాంలో కూడా పాలమూరు ప్రాజెక్టు ముందడుగు వేయలేదు.. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే ఆ ప్రాజెక్టుకు రూపాన్ని ఇచ్చారు.. ఐదు జలాశయాలను పూర్తి చేశారు.. విమర్శలు మాని మీకు దమ్ముంటే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి తెలంగాణ భవన్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ కరువు కోరల్లో చిక్కుకున్న పాలమూరు జిల్లాలో వర్షాలు లేక, వ్యవసాయం సక్రమంగా సాగక రైతులు రాష్ట్రాన్ని దాటి వలస కూలీలుగా వెళ్ళిపోతుంటే చూడలేక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఐదు లిఫ్టులను విజయవంతంగా పూర్తి చేశారని, ఒక లక్ష్మీదేవి పల్లి మాత్రమే మిగిలిపోయిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉండి ఉంటే అది కూడా పూర్తయ్యేదని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి శిలాఫలకం వేస్తే, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మొక్కలు నాటి వెళ్లారు తప్ప ప్రాజెక్టు ఘోష పట్టించుకోలేదని అన్నారు. బిజెపికి ముందు కేంద్రంలో , బీఆర్ఎస్ కు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, మరి ఆ సమయంలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇప్పించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు తమ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రిగా ఉన్నారని, అప్పటి పరిస్థితులు అన్నీ దగ్గరుండి చూసి కూడా ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పుడు జిల్లా మంత్రి, జిల్లా సీఎం కూడా ఉన్నందున పాలమూరు ప్రాజెక్టును తేలికగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని వివాదాలు, విమర్శించడానికి ఎత్తైన ప్రాంతంలో ఉండి అందరికీ ప్రయోజనకరంగా మారే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని హితువు పలికారు

# తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్తరణం

**హైదరాబాద్ (భారత శక్తి)** మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు..సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు..కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే గురువారం కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఊస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కెదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. మరికొందరి శాఖల మార్పులు ఉంటాయనే చర్చ ఉంది.

సామాజిక సమీకరణాల ఆధారంగా..పనితీరు ఆధారంగా ఇద్దరు, ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను రీప్లేస్ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులను కూడా భర్తీ చేసే ఛాన్స్ ఉందట. మొత్తంగా ఐదు మంత్రి పదవుల భర్తీ జరగనుందనేది కాంగ్రెస్ నేతల అంచనా. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు బీర్ల అయిలయ్య, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విజయశాంతి పేర్లు మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తున్నాయి.ఇక కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి క్యాబినెట్ ర్యాంక్‌తో జి.కిషన్ రెడ్డి, సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ ఉన్నారు. జాతీయ ప్రయోజనాలు.. రాష్ట్రంలోని పార్టీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని పార్టీకి పని చేసేలా చేసి.. వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశాలు ఇస్తారని కమలం పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది.

అయితే కిషన్‌రెడ్డి, సంజయ్‌ని తప్పిస్తే..వారి స్థానంలో..అదే సామాజికవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పిస్తారని అంటున్నారు. కిషన్ రెడ్డి ప్లేస్‌లో డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల పేర్లు బలంగా విన్పిస్తున్నాయి.కిషన్ రెడ్డి బెర్తుకు ఢోకా ఉండకపోవచ్చని..ఆ మేరకు ఆయనకు క్లారిటీ ఇచ్చారనే టాక్ కూడా నడుస్తోంది. ఇక బండి సంజయ్ ప్లేస్‌లో ధర్మపురి అరవింద్ లేదా ఈటల రాజేందర్‌కు ఛాన్స్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకపోవడంతో..తనకు కేంద్రమంత్రి పదవి ఇస్తారని ఈటల బలంగా నమ్ముతున్నారట. ఏదేమైనా..గురువారం జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీ..23న జరిగే రాష్ట్రమంత్రి వర్గ సమావేశం..ఎవరెవరికి ఆఖరి క్యాబినెట్ భేటీ కాబోతోందో చూడాలి.

# ఏటీఎం నగదు వాహనం దొంగతనం

**- నిందితుడు అరెస్టు**

**హైదరాబాద్** సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం వద్ద నగదు రవాణా వాహనం దొంగతనం కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించినట్లు ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు షేక్ రెహమాన్ (46)ను కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా వద్ద అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.9,53,760 నగదు, ఒక మొబైల్ ఫోన్, ఇన్నోవా క్రిస్టా వాహనం తాళం చెవి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. బషీర్ బాగ్ లోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ శిల్పవల్లి వివరాల ప్రకారం.. మే 19న క్లియర్డ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అూా) సిబ్బంది వివిధ వ్యాపార సంస్థల నుంచి నగదు సేకరించి కోఠిలోని ఎస్‌బీఐ ప్రధాన శాఖకు చేరుకున్నారు. ఈ సమయంలో ఇద్దరు కస్టోడియన్లు నగదుతో బ్యాంకులోకి వెళ్లగా, గన్‌మ్యాన్ వాష్ రూమ్ కోసం వాహనం నుంచి బయటకు వెళ్లాడు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్న క్యాష్ రవాణా చేస్తున్న డ్రైవర్ షేక్ రెహమాన్ రూ.19 లక్షల నగదు ఉన్న వాహనాన్ని తీసుకుని పరారయ్యాడు. దీనితో కస్టోడియన్ గడ్డం మల్లేష్ సుల్తాన్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాహనం కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి సమీపంలో గుర్తిమచారు. అయితే అందులోని రెండు నగదు బ్యాగ్స్ లో ఉన్న 9.6 లక్షలను నిందితుడు తీసుకొని పారిపోయినట్లు గమనించారు. సాంకేతిక ఆధారాలు మరియు దర్యాప్తు సహాయంతో నిందితుడు గుల్బర్గాలో ఉన్నట్లు గుర్తించిన ప్రత్యేక బృందం, మే 21న గుల్బర్గా సబేరా గెస్ట్ హౌస్ వద్ద అతడిని అదుపులోకి తీసుకుని , అతని నుండి 9.5 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన సుల్తాన్ బజార్ పోలీస్ సిబ్బందిని డీసీపీ అభినందించారు.

### బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కోసం

# ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం అధినేత కేసీఆర్ ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. డిజిటల్ ప్రక్రియలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు జరగనుంది.119 నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను బీఆర్ఎస్ అధినేత నియమించారు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు తెలంగాణ భవన్‌లో ఐటీ నిపుణులతో డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. సభ్యత్వ నమోదు కోసం డిజిటల్ యాప్‌ను రూపొందించారు. తెలంగాణ భవన్‌లో శిక్షణ తర్వాత..పార్టీ జిల్లా కార్యాలయాల్లో పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నారు.పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున వారం రోజుల పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. డిజిటల్ సభ్యత్వ నమోదు శిక్షణ పూర్తయిన తర్వాత, సభ్యత్వ పునరుద్ధరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభించనున్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో శిరివెళ్ల

**- అప్రమత్తం చేస్తున్న పోలీసులు - నిర్లక్ష్యం వహిస్తున్న బ్యాంకు మేనేజర్లు.**

**శిరివెళ్ల మే 22 :** సైబర్ నేరగాళ్లు రకరకాల కుయుక్తులతో కుట్రలతో టెక్నాలజీని అడ్డుపెట్టుకొని ఇతరుల బ్యాంకు ఖాతాల నుండి నగదును సులువుగా ఈజీగా తమ ఖాతాలకు జమ చేసుకుంటున్న సంఘటనలు ఆయా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ల నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని వేలెత్తి చూపుతున్నాయి. బ్యాంకుల్లో నగదు దాచుకున్న లావాదేవీలు జరుపుకున్న సేఫ్టీ ఉన్నట్లా లేనట్లా అని పలువురు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకు కి వెళితే సవాలక్ష డాక్యుమెంట్లు కావాలంటూ పాన్ కార్డు ఆధార్ కార్డు పాస్ బుక్ తంబు ఐరిస్ వంటి ఆధారాలు కావాలని బ్యాంకు ఖాతాదారునికి చెబుతూ లావాదేవీలలో ముప్పు తిప్పలు పెడుతున్న బ్యాంక్ మేనేజర్లు ఈ సైబర్ నేరగాళ్లకు సులువుగా ఎలా నగదు దారా దత్తం చేస్తున్నారని పలువురు ఘాటుగా విమర్శిస్తున్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని బీజాబీర్ అను యువకుడు తను ఫోన్ పే నుండి ఇతరులకు పంపకుండానే నేరుగా తన ఖాతా నుండి నగదు డెబిట్ అయినట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.హ సిరివెళ్ల యూనియన్ బ్యాంక్ నుండి తమ నగదు సుమారు 1 లక్ష 5 వేలు పైగా సైబర్ నేరగాళ్లు దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు సదరు విషయమై యూనియన్ బ్యాంక్ వద్దకు మేనేజర్ వద్దకు వెళ్లగా మేనేజర్ దురుసుగా అలసత్వంగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వెళ్లి కంప్లైంట్ ఇచ్చుకపో ఇక్కడ నీకు సంబంధం లేదు. ఫోన్ పే వాడవద్దు అంటూ సమాధానం చెప్పినట్లు వాపోయాడు ఫోన్ పే వాడుతున్నప్పటికీ బ్యాంకు నుండి నగదు ఎలా జమ అయ్యింది ఎక్కడికి వెళ్ళింది ఏ ఖాతాలో ఉన్నది అని అడిగితే సదరు బ్రాంచ్ మేనేజర్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని అన్నారు

తమ ఖాతా నుండి నగదు డెబిట్ క్రెడిట్ కాకుండా హోల్డ్ లో పెట్టాల్సిన బ్యాంకు మేనేజర్ అలసత్వపు సమాధానంతో నష్టపోయిన ఖాతాదారునికి మరింత నష్టపోయే విధంగా సమాధానం చెబుతున్నారని అన్నారు సదరు సైబర్ క్రైమ్ నేరగాళ్లకు చిక్కినటువంటి జాబి సిరివెళ్ల పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ ద్వారా వ్యవసాయం చేస్తున్నానని ఒక రైతు కష్టార్జితాన్ని ఒక బ్రాంచ్ నుండి మరొక ఖాతాకు బదిలీ అవుతుంటే బ్రాంచి మేనేజర్ ఏం చేస్తున్నారని బ్రాంచ్లో సెక్యూరిటీ లేదా అని ప్రశ్నించారు ప్రస్తుతం సిరివెళ్ల మండల వ్యాప్తంగా ఏపీకే ఆప్ లో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయని వాటిపై క్లిక్ చేసి ఆర్థిక నష్టాలు చెవి చూడరాదని జావిద్ మండల ప్రజలకు తెలియజేశారు సైబర్ నేరగాళ్లు దోచేసిన సొమ్మును రికవరీ చేసి న్యాయం చేయాలని అధికారులను జావిద్ కోరారు.

## జియో మైసూర్ గోల్డ్ మైన్స్ బాధిత రైతులకు అండగా బిజెపి

**- మంత్రి కొల్లు రవీంద్ర కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు.**



తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి పగిడిరాయి మధ్యలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్‌ను శుక్రవారం రోజున గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిను కలిసి రైతుల సమస్యను విన్నవించారు.మైన్స్ యాజమాన్యం రైతుల పొలాల్లో కరెంటు స్తంభాలు నాటి,ప్రతి పోల్‌కు రూ 6000 నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు చెల్లించలేదని వినతి పత్రం ద్వారా తెలిపారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర,రైతుల సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మన్న,కర్నూలు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి హోసూర్ బ్రహ్మయ్య,పత్తికొండ మండల అధ్యక్షులు కరణం నరేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్,రాంపల్లి రంగయ్య,పత్తికొండ ప్రధాన కార్యదర్శి వీరేష్,ఎద్దులదొడ్డి లక్ష్మణస్వామి, శ్రీనివాస్ ఆచారి,ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కృష్ణ,రైతులు తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్

**కడప** మైదుకూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ గ్రామ సమస్యలు, వ్యక్తిగత వినతిపత్రాలు (అర్జీలు) ఎమ్మెల్యే కి సమర్పించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెంటనే స్పందించి, సంబంధిత శాఖ అధికారులకు ఆ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ని ప్రజలు అభినందించారు.

# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

**- అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం,**

**- భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల** అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్,ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు.జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు,పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు,పురోగతి,అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఇందిరా మహిళా శక్తి చీరలు,కళ్యాణ లక్ష్మి చెక్కులు,దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు,ఎంపీడీఓలకు కంప్యూటర్లు,ప్రింటర్లు అందజేశారు.చేనేత జౌళి శాఖ,జిల్లా సంక్షేమ శాఖ,మెప్మా,వ్యవసాయ,ఉద్యానవన,మహిళా సంఘాలు,మత్స్య శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి.వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్,జిల్లా కలెక్టర్,ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయడం,చైతన్యపర్చడం,భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని,అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందుతుందని తెలిపారు.అన్ని గ్రామాలు,మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు నిర్వహించామని,అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని వెల్లడించారు.ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు తమిళనాడు లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు అవుతుందని,కేరళలో కూడా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.మిగితా రాష్ట్రాలు కూడా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేస్తున్నాయని తెలిపారు.ఎస్సీల వర్గీకరణ,బీసిల జనగణన చేశామని పేర్కొన్నారు.త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలో,ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఇక్కడ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న వారి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,రైతు రుణ మాఫీ చేశామని,రైతు భరోసా అందిస్తున్నామని వెల్లడించారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు.కార్మిక,ధార్మిక క్షేత్రం అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా పనులు చేస్తున్నామని స్పష్టం చేశారు.సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు కోటి చీరల ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చామని,గతంలో కూడా ఇచ్చామని దీంతో కార్మికులకు 6 నుంచి 7 నెలల పాటు ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు.మొదటి సారి చీరల ఆర్డర్ నీలి రంగు ఇచ్చామని,ఇప్పుడు ఆకు పచ్చ రంగు ఇచ్చామని తెలిపారు.వస్త్ర పరిశ్రమకు బకాయిలు చెల్లించామని గుర్తు చేశారు.రాష్ట్రం మొత్తం పంపిణి చేసే చీరలు ఇక్కడి సిద్దం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి చీరలు మొదట స్వశక్తి సంఘాలకు ఇచ్చామని,ఇప్పుడు అందరికి ఇస్తున్నామని వెల్లడించారు.37 వేల మంది మహిళలకు చీరలు సిరిసిల్లలో ఇస్తామని తెలిపారు.వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని,సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు శంకు స్థాపన చేశారని గుర్తు చేశారు.మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని,దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు.సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొరుకుతుందని తెలిపారు.త్వరలో రెండో దశలో అర్హులకు ఇస్తామని పేర్కొన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు అయిందని,రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు.నాణ్యమైన భోజనం,విద్య అందిస్తామని తెలిపారు.కాస్మోటిక్,డైట్ చార్జీలు పెంచామని,తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు.నియోజకవర్గానికి ఒకటి వస్తాయని,ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు.రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.లో వోల్టేజి పరిష్కారానికి సబ్ స్టేషన్ల ప్రారంభించామని,నూతన వాటి నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు.రైతులు నిర్ణీత డబ్బులు చెల్లిస్తే రైతులకు విద్యుత్ కనెక్షన్,స్తంభాలు ఇస్తారని,అలాగే ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న లూస్ వైర్లు,స్థంభాలు తొలగిస్తారని తెలిపారు జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.మొత్తం 99 రోజుల కార్యాచరణ కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.మొదటగా గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయిలో సభలు పెట్టమని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పూర్తిలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు.వేములవాడ రాజన్న గుడి విస్తరణ,అభివృద్ధి పనులు,ప్రధాన రోడ్డు విస్తరణ,బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.జిల్లాలోని అందరి సహకారంతో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు.రానున్న అన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అల్పాహారం పథకం,కుటుంబ జీవిత బీమా,ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం పథకం,దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు,పంటల మార్పిడి,సేంద్రియ వ్యవసాయం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నదని తెలిపారు.ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు

దీంతో రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని వివరించారు.డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని గుర్తు చేశారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రంక్ అండ్ డ్రైవ్,రాంగ్ రూట్,హెవీ స్పీడ్ తో వెళ్ళడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి చికిత్స,కౌన్సెలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు.జిల్లాలో గంజాయి నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ వేసవిలో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలని సూచించారు.సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు,జిందం కళ,వైస్ చైర్మన్లు నరాల శేఖర్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూప,రాజు,లచ్చయ్య,సబేరా బేగం,విజయ,ఆత్మ వేములవాడ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి,ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి,కే ఎస్ బీ కుమారి,డీఎస్పీ నాగేంద్రచారి,సీపీఓ శ్రీనివాసాచారి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జొన్నగిరి గోల్డ్ మైన్స్‌లో

## స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి: సి.పి.ఐ

**- మ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రికు వినతిపత్రం అందజేసిన సిపిఐ నాయకులు.**



**తుగ్గలి:** తుగ్గలి మండలం జొన్నగిరి-పగిడిరాయి మధ్య ఏర్పాటు చేస్తున్న గోల్డ్ మైన్స్‌లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) తుగ్గలి మండల సమితి తెలియజేసింది.ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో మండల సిపిఐ నాయకులు మంత్రి కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సి.పి.ఐ నాయకులు మాట్లాడుతూ తుగ్గలి మండలం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతమని,ఇక్కడ ఐదేళ్లకు ఒకసారి కూడా సరిగా పంటలు పండవని,ఇక్కడ ఉపాధి లేక యువత హైదరాబాద్,బెంగళూరు వంటి నగరాలకువలస వెళుతున్నారన్నారు. గోల్డ్ మైన్స్ వస్తే ఉద్యోగాలు వస్తాయని, స్థానికులకు ప్రాధాన్యత ఇస్తామని కంపెనీ వారు భూసేకరణ సమయంలో హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కి బీహార్, రాజస్థాన్,యూపీ నుండి కార్మికులను తెచ్చుకుంటున్నారని వారు మంత్రికి వివరించారు.మా మండలంలో ఐటీఐ, డిప్లొమా చేసిన నైపుణ్యం గల యువకులు వందల సంఖ్యలో ఉన్నారని,వారిని కాదని బయటి రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం అన్యాయని వారు మంత్రికి తెలియజేశారు.టెక్నికల్ కోర్సులు చేసిన స్థానికులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోని,భూములు కోల్పోయిన ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిపిఐ నాయకులు మంత్రి కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ నాయకులు ఎర్రగుడి భాస్కర్ రెడ్డి,కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూమి కబ్జా యత్నంలో ఎంపి

విజయవాడ ఎన్టీఆర్ జిలాల్లో పార్లమెంట్ సభ్యుడు, ఏడు గురు ఎమ్మెల్యే లు దోపిడీ మీదనే దృష్టి పెట్టారు. దసరా ఉత్సవాలకు పోటీగా విజయవాడ ఉత్సవాలు పెట్టి గొడుగు వెంకటేశ్వర స్వామి భూమి దోచుకోవాలని ప్లాన్ వేశారని జిల్లా వైకాపా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు.శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ఎంపీ ప్లాన్ కి వ్యతిరేకముగా విశ్వహిందు పరిస్థితి వంటి వాళ్ళు కోర్ట్ కి వెళ్లారు. కోర్ట్ ఉత్సవాలు 56 రోజులు ముగిసిన తర్వాత ఖాళీ చేయాలనీ చెప్పింది. నవంబర్ తో 56 రోజులు గడిచిన ఈ రోజు కి స్థలం ఖాళీ చేయలేదు. ఎండోమెంట్ అధికారులకు చిత్త శుద్ధి ఉంటే స్థలం దేవాలయం కి చెందింది అని బోర్డు పెట్టాలి. ఎంపీ స్థలం దోచుకోవాలని పట్టుబట్టాడు.... ఆ పట్టుదల విజయవాడ అభివృద్ధి మీద లేదు. చంద్రబాబు, లోకేష్ తో చెప్పించుకొని భూమి దోచుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ధర్మిక సంస్థ ఏర్పాటు చేసి స్థలం దోచుకోవాలని కోరుకొంటున్నాడు. ఉత్సవాలకు స్థానిక బీజేపీ నేత మట్టి తోలాడు.. ఆ డబ్బులు ఇవ్వలేదు. కలెక్టర్, అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలి. ఎంపీ స్థానిక ప్రజా ప్రతినిధులు కబ్జాలు చేయడానికి దోపిడీలు చేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. స్థలాన్ని కాపాడడంలో వైఎస్ఆర్సీపి పోరాటం చేస్తుందని అన్నారు.

### ఉగ్ర నరసింహుని సన్నిధిలో

# మహా అన్నదాన కార్యక్రమం



**హుజూర్ నగర్** ఒకపక్క భగ భగ మండుతున్న ఎండలు మరి ఒకపక్క చల్లని నరసింహుని చూడాలని తపన ఆరాటం ఈ రెండు సవాలను ఎదుర్కొంటూ భక్తులు ఎండలనీ సైతం లెక్కచేయకుండా నరసింహుని సన్నిధికి తరలివస్తున్నారు ప్రతి శుక్రవారం లాగానే భక్తులు స్వామిని దర్శించుకుని తమ కోరికలను మొక్కుబడును చెల్లించుకుంటున్నారు ఈ కార్యక్రమానికి అన్నదానం దాత. తాటి త్రినేష్ రెడ్డి కావ్య దంపతులు. హుజూర్ నగర్ వాస్తవ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో కష్టాలతో బాధలతో ఇబ్బందులతో భక్తులు ఇంటి నుండి బయలుదేరి స్వామి వారి సన్నిధికి వచ్చాక వాటినన్నిటిని మర్చిపోయి ఎంతో సంతోషం ఇక్కడ కలుగుతుందని వారు తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భక్తులు ఎండల్ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని స్వామివారి సన్నిధికి రావాలని స్వామివారి కృప కు పాత్రులు కావాలని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ కోటేశ్వరరావు అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

**పటాన్ చెరు,** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామిక వాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy